

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

ఆదివారం 22 డిసెంబర్ 2024 | 14 పేజీలు


# "భూ భారతి" తో భూ సమస్యలకు పరిష్కారం...!!!






- రైతుల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన కొత్త పథకం
- ధరణి పోర్టల్‌లోని లోపాలకు పరిష్కారం
- భూమికి సంబంధించిన వివాదాల నివారణ
- భూ రికార్డుల ఆధునికీకరణ...

2లో

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

తెలంగాణ ప్రభుత్వం యొక్క నూతన భూమి రికార్డుల పథకం... రైతుల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన కొత్త పథకం భూభారతి. ఇది భూమి రికార్డులను ఆధునికీకరించి, భూమికి సంబంధించిన వివాదాలను తగ్గించడం, భూమికి సంబంధించిన సమాచారాన్ని పారదర్శకంగా అందించడం లక్ష్యంగా పెట్టుకుంది.భూ భారతి" తో భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ప్రభుత్వం తెలుపుతుంది. భూభారతి ముఖ్య ఉద్దేశం గతంలో ఉన్న ధరణి పోర్టల్‌లో అనేక లోపాలు ఉన్నాయని గుర్తించిన ప్రభుత్వం, వాటిని సరిచేయడానికి భూభారతిని ప్రవేశపెట్టింది. భూమికి సంబంధించిన వివాదాలు రైతులను తీవ్రంగా ఇబ్బంది పెడుతున్నాయి. భూభారతి ద్వారా ఈ వివాదాలను తగ్గించడం లక్ష్యం దిశగా అడుగులు వేస్తుంది.భూమికి సంబంధించిన సమాచారం ప్రజలందరికీ అందుబాటులో ఉండేలా చేయడం... పాత పద్ధతుల్లో ఉన్న భూమి రికార్డులను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నవీకరించడం చేస్తుంది.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి..

- పీహెచ్ సీల్లో ప్రసవాల సంఖ్య పెంచండి
- మాతా శిశు మరణాలను నివారించాలి
- ఆరోగ్య మహిళపై విస్తృత అవగాహన కల్పించాలి

-కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేసే సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా వైద్యాధికారులు, పీహెచ్ సీ మెడికల్ ఆఫీసర్లతో నిర్వహించిన సమావేశం లో కలెక్టర్ మాట్లాడారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ పీహెచ్ సీల్లో ప్రసవాల సంఖ్య పెంచి.. మాతా శిశు మరణాలను నివారించాలని (మిగతా 2లో)






## అద్భుతమైన ఆరోగ్యానికి ప్రాచీన వారసత్వ విలువైన కానుక యోగా, ధ్యానం

- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్.

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

సంపూర్ణమైన ఆరోగ్యం కోసం భారతదేశ ప్రాచీన వారసత్వం ఇచ్చిన విలువైన కానుక ధ్యానం, యోగా అని వీటితో మానసిక, శారీరక ఆరోగ్యం పై పట్టు సాధించవచ్చు అని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్‌అన్నారు. అంతర్జాతీయ మొదటి మెడిటేషన్ (ధ్యానం) దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో  అంతర్జాతీయ మెడిటేషన్  దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా నిత్యం బిజీ బిజీ గా ఉండే అధికారులు, సిబ్బంది నిత్యం ధ్యానం, యోగా సాధనతో తమ ఆరోగ్యంపై (మిగతా 2లో)

## పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల సర్వే

- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- ముస్తాబాద్ మండలంలో ఆకస్మిక పరిశీలన

**సూర్య రాజన్న సిరిసిల్ల**

ఇందిరమ్మ ఇండ్ల సర్వే పారదర్శకంగా కొనసాగుతున్నదని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. ముస్తాబాద్ మండల కేంద్రంతోపాటు మండలంలోని పోతుగల్ లో  అధికారులు సర్వే చేస్తుండగా, శని వారం కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ఆయా గ్రామాల్లో దరఖాస్తుదారుల పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. ప్రజా పాలన కింద జిల్లాలోని ఆయా గ్రామాలు, మున్సిపల్ పరిధిలో  ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. అర్జీదారుల పూర్తి వివరాలు తెలుసుకునేందుకు అధికారులు సంబంధిత గ్రామాలు,(మిగతా 2లో)



# భూ భారతి" తో భూ సమస్యలకు పరిష్కారం...!!!

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

భూభారతి యొక్క ప్రధాన లక్షణాలు..

- సర్వే ద్వారా భూమికి సంబంధించిన సమస్యలను పరిష్కరించడం ద్వారా శాశ్వత పరిష్కారం లభిస్తుంది.
- భూ హక్కులకు శాశ్వత రక్షణగా వుండి భూ హక్కులను శాశ్వతంగా కాపాడటం జరుగుతుంది.
- భూమి వివాదాలను త్వరితగతిన పరిష్కరించడం.
- భూమికి సంబంధించిన సమాచారాన్ని పారదర్శకంగా అందించడం.
- ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి భూమి రికార్డులను నిర్వహించడం.

**భూభారతి ఎలా పని చేస్తుంది?**

భూభారతి పోర్టల్ ద్వారా ప్రజలు తమ భూమికి సంబంధించిన సమాచారాన్ని తాము తెలుసుకోవచ్చు. ఈ పోర్టల్‌లో భూమికి సంబంధించిన అన్ని రకాల సమాచారం అందుబాటులో ఉంటుంది.రైతులు తమ భూమికి సంబంధించిన సమాచారాన్ని తాము తెలుసుకోవచ్చు. భూమికి సంబంధించిన వివాదాలను త్వరితగతిన పరిష్కరించుకోవచ్చు. భూమి రికార్డులను ఆధునికీకరించడం ద్వారా ప్రభుత్వం భూమికి సంబంధించిన విధానాలను మరింత సమర్థవంతంగా అమలు చేయగలదు. ప్రజలందరికీ భూమికి సంబంధించిన



సమాచారం అందుబాటులో ఉండేలా చేయడం ముఖ్య ఉద్దేశం. ఈ పథకం ద్వారా భూమికి సంబంధించిన వివాదాలను తగ్గించి, భూమికి సంబంధించిన సమాచారాన్ని పారదర్శకంగా అందించడం జరుగుతుంది.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి..

***(మొదటి పేజి తరువాయి)***

ఆదేశించారు.నెలాఖరులోగా తమకు నిర్దేశించిన ప్రసవాల లక్ష్యం చేరుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్లు చేసిన ప్రసవాల గురించి అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో డెలివరీ సమయంలో మెడికల్ ఆఫీసర్ ఉన్నది లేనిది రికార్డు నమోదు చేయాలన్నారు.

**ఆరోగ్య మహిళపై అవగాహన కల్పించాలి**

తమ తమ పీహెచ్ సీ పరిధిలో ఆరోగ్య మహిళ కార్యక్రమం పై విస్తృత అవగాహన కల్పించాలన్నారు. 13 ఏళ్లు దాటిన వారందరికీ ఆరు నెలలకోసారి స్క్రీనింగ్ నిర్వహించి అన్ని వైద్య పరీక్షలు చేయాలన్నారు. పారిశుద్ధ్య కార్మికులకు తప్పనిసరిగా చేయించాలన్నారు. పరీక్ష ఫలితాల వివరాలను నమోదు చేయాలన్నారు. బీపీ, షుగర్, రక్తహీనత, క్యాన్సర్ పై అవగాహన



కార్యక్రమాలు చేపట్టాలన్నారు. క్యాన్సర్ ను మొదటి దశలో గుర్తిస్తే చికిత్సతో నయం చేయవచ్చన్నారు.శుక్రవారం సభకు మెడికల్ ఆఫీసర్లు విధిగా హాజరు కావాలన్నారు. తమ సెంటర్ పరిధిలో మందులు వృథా కాకుండా చూడాలన్నారు.ప్రతివారం సీడీపీఓ, సూపర్ వైజర్, ఆశా వర్కర్లతో సమావేశం ఏర్పాటు చేసి వివరాలు తెలుసుకోవాలన్నారు.అంకితభావంతో విధులు నిర్వర్తిస్తే మంచి పేరు దానంతట అదే వస్తుందని పేర్కొన్నారు.

**మాతా శిశు మరణాలు జరగకుండా చర్యలు**

ఆస్పత్రుల్లో మాతా శిశు మరణాలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులను ఆదేశించారు. ఆశా వర్కర్లు, ఏఎన్ఎంల సాయంతో గర్భిణీలు ప్రతినెల పరీక్షలు చేయించుకునేలా చూడాలన్నారు. హై రిస్క్ కేసుల విషయంలో నిపుణులను సంప్రదించాలన్నారు. అనంతరం యండీఆర్, సీడీఆర్ కేసుల గురించి చర్చించారు. వారి కుటుంబ సభ్యులను అడిగి పలు వివరాలు తెలుసుకున్నారు.

ఈ కేసులకు సంబంధించి ప్రత్యేక రిజిస్టర్ ఏర్పాటు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. జిల్లాలో సెప్టెంబర్ నుంచి ఇప్పటివరకు 29,712 మందికి ఆరోగ్య మహిళ కింద పరీక్షలు నిర్వహించినట్లు డీఎంహెచ్ వో వెంకటరమణ తెలిపారు. ఈ సమావేశంలో ఎంసీహెచ్ పీవో డాక్టర్ సనా, డిప్యూటీ డీఎంహెచ్ ఓ చందు, డీఐఓ సాజిదా, పీఓ డీటీ టీ ఉమశ్రీ, జిల్లాలోని మెడికల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

### అవును అంబేద్కర్ మా దేవుడే

# అందరి దేవుళ్ళతోపాటు అంబేద్కర్ ను కొలుస్తాం

**- కాంగ్రెస్ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మాకు దేవుడే.. అందరి దేవుళ్ళతోపాటు అంబేద్కర్ ను కొలుస్తామని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. అయితే బిజెపి, కేంద్ర మంత్రి అమిత్ షాకు వచ్చిన నొప్పి ఏంటని ప్రశ్నించారు. పార్లమెంటులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా పార్లమెంటు సభ్యత్వాన్ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలని డిమాండ్ చేశారు.శనివారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ ఒక బాధ్యత గల కేంద్ర మంత్రిగా ఉండి రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని పేర్కొన్నారు. ఎన్నికల వేళ బిజెపి తమకు అన్ని మతాలు, కులాలు సమానమని నీతి వాక్యాలు వల్లిస్తూ ఓట్లు దండుకొని అధికారంలోకి రాగానే వారి వైఖరిలో మార్పు వస్తున్నదని మండిపడ్డారు. ఎన్నికల వేల..ఒక మాట ఎన్నికల తర్వాత మరో మాట.. ఈ ద్వంద్వ వైఖరిని ప్రజలంతా గమనిస్తున్నారని పేర్కొన్నారు. భారతదేశంలో పార్లమెంటు వ్యవస్థ ఏర్పడింది బిఆర్ అంబేద్కర్ కృషి వల్లేనని, అలాంటి పార్లమెంటులోనే ఆ మహానేతను కించపరిచినట్లు మాట్లాడడం భావ్యం కాదని పేర్కొన్నారు. కేంద్రంలో అధికారంలో ఉందనే పొగరుతోనే కేంద్ర మంత్రి అమిత్ షా మాట్లాడడం సరైన పద్ధతి కాదని పేర్కొన్నారు. భారతదేశం అన్ని మతాలకు నిలయమని, అన్ని కులాలను



సమానంగా చూడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉంటుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రిజర్వేషన్లు మార్చేందుకు కుట్ర పన్నుతున్నదని ఆరోపించారు. అంబేద్కర్ ను అవమానించిన అమిత్ షా తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని, లేనియెడల కేంద్రమంత్రి వర్గం నుంచి ఆయనను భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఆయనపై అట్రాసిటీ కేసు పెట్టి వెంటనే అరెస్టు చేయాలని పేర్కొన్నారు. ఎన్నికల్లో పోటీ చేయకుండా కేంద్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని కోరారు. బిజెపి దేశంలో అలజడులు సృష్టించేందుకు కుట్ర పన్నుతున్నదని మండిపడ్డారు. వీటిని ప్రజలంతా గమనిస్తున్నారని, బిజెపికి తగిన బుద్ధి చెప్తారని వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు.

# క్యాన్సర్ తో లైన్మెన్ మృతి

**సూర్య వేములవాడ:**

వేములవాడ రూరల్ మండలం హన్మాజీపేట గ్రామానికి చెందిన ఆడెపు అశోక్ (55) అనే ప్రభుత్వ లైన్మెన్ గత కొంతకాలంగా ప్రాణాంతకమైన క్యాన్సర్ వ్యాధితో పోరాడుతూ శుక్రవారం రాత్రి మృతి చెందారు. ఆడెపు అశోక్ వేములవాడ, రుద్రంగి పరిసర ప్రాంతాల్లో గత కొన్ని సంవత్సరాలుగా విద్యుత్ శాఖలో అమూల్యమైన



సేవలు నిర్వహించి ప్రస్తుతం లింగంపల్లి లైన్మెన్ గా పనిచేస్తూ మృతి చెందడం బాధాకరమంటూ ఆవేదన వ్యక్తం చేశారు. పరిసర గ్రామాల ప్రజలు, పలువురు రాజకీయ నాయకులు, విద్యుత్ శాఖ అధికారులు, ఆయనతో పనిచేసిన తోటి సిబ్బంది సంతాపం వ్యక్తం చేశారు. అశోక్ కు భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. శనివారం ఆయన స్వగ్రామంలో అంత్యక్రియలను నిర్వహించేందుకు కుటుంబ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు.

# పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల సర్వే

***(మొదటి పేజి తరువాయి)***

మున్సిపాలిటీలోని వార్డుల్లో మొబైల్ అప్లికేషన్ ద్వారా సర్వే చేస్తున్నారని వివరించారు. క్షేత్ర స్థాయిలో అన్ని వివరాలు సేకరిస్తున్నారని తెలిపారు. సర్వేకు వచ్చే అధికారులకు దరఖాస్తుదారులు సహకరించాలని కోరారు.

**- విద్యాలయాల తనిఖీ**

తంగళ్లపల్లి మండలం గండిలచ్చపేట లోని ఎంపీపీఎస్, అంగన్వాడి కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు, పాఠాలు బోధిస్తున్న విధానాన్ని పరిశీలించారు. ఎంత విద్యార్థులు వస్తున్నారో అడిగి తెలుసుకున్నారు.

**- సిరిసిల్ల బల్దియా లో పరిశీలన**

సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఆయా విభాగాల్లో పరిశీలించి, మున్సిపల్ మేనేజర్ మీర్జా ఫసహత్ అలీ బేగ్ ను అడిగి తెలుసుకున్నారు.కలెక్టర్ వెంట హౌసింగ్ డీఈ భాస్కర్, డీఎల్ పీఓ నరేష్, ఎంపీఓ బీరయ్య ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అద్భుతమైన ఆరోగ్యానికి ప్రాచీన వారసత్వ విలువైన కానుక యోగా, ధ్యానం

***(మొదటి పేజి తరువాయి)***

పట్టుసాధించవచ్చన్నారు. అధికారులు, సిబ్బంది నిత్యం విధినిర్వహణలో ఉండటం వలన తమ ఆరోగ్యం పట్టించుకోకపోవడంతో ఎన్నో రకాల అనారోగ్యాలకు గురవుతున్నారని ఆరోగ్యంగా ఉంటేనే ప్రజలకు సమర్థవంతంగా సేవలందించగలమని అన్నారు. మిగతా ఎక్సర్సైజ్ లగా కాకుండా ఎక్కడైనా ఎలాంటి వ్యాయామ పరికరాలు అవసరం లేకుండా ఆరోగ్యాన్ని మానసిక సమతుల్యత లభించే ఏకైక మార్గం ధ్యానం ,యోగ అని అన్నారు. యోగా ద్వారా మెరుగైన జీవనం, అద్భుతమైన శారీరక, మానసిక, ఆధ్యా త్మిక ఆరోగ్యం, ఉత్తమ ఆలోచనలు కలుగుతాయన్నారు. అధికారులు , సిబ్బంది యోగాను దైనందిన జీవితంలో ఒక భాగంగా మార్చుకోవడం ద్వారా ఆనందకర జీవితాన్ని పొందగలరని అన్నారు. ప్రతి ఒక్కరూ ప్రతి రోజూ అరగంట పాటు యోగా చేస్తే చాలా వరకూ అనారోగ్యం బారిన పడకుండా ఉండవచ్చనన్నారు. ఈ సందర్భంగా యోగ శిక్షకుల తో కలసి ఎస్పీ, అధికారులు, సిబ్బంది ధ్యానం , యోగా చేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ లు రఘు చందర్, రాములు, సి.ఐ శ్రీనివాస్ ,రామ్ నర్సింహారెడ్డి, అరిఫ్ అలీ ఖాన్, వేణుగోపాల్, ఆర్.ఐ రామక్రిష్ణ, వేణు ఎస్.ఐ లు సిబ్బంది పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణలో అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవు

**-ప్రోయాక్టివ్ పోలీసింగ్ ప్రాధాన్యత ఇవ్వండి**

**-రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్**

**సూర్య-గోదావరిఖని**



శాంతిభద్రత పరిరక్షణలో అలసత్వం ప్రదర్శించే అధికా రులు, సిబ్బందిపై శాఖపరమైన చర్యలు తప్పవని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ హెచ్చరించారు. ఈ మేరకు శనివారం వార్షిక తనిఖీల్లో భాగంగా గోదావరిఖని ఏసిపి కార్యాలయాన్ని సీపీ తనిఖీ చేశారు. మొదటగా ఏసిపి కార్యాలయానికి చేరుకున్న పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ కు ఏసీపీ మడత రమేష్ మొక్కను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం కార్యాలయం లోని రికార్డులను పరిశీలించడంతో పాటు, ఏసిపి అధ్వర్యంలో దర్యాప్తు జరిగిన కేసుల ప్రస్తుత స్థితిగతులపై, గ్రేవ్ కేసుల్లో నిందితుల అరెస్టు, దర్యాప్తు జరుగుతున్న తీరును సీపీ ఏసీపీ ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గోదావరిఖని సబ్ డివిజినల్ పోలీస్ అధికారులతో కమిషనర్ మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో పోలీస్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని, నేరాల కట్టడి కొసం అధికారులు సమిష్టిగా సమన్వయము తో పనిచేయాలని, నేరం జరిగిన వెంటనే వేగంగా స్పందించాలని సూచించారు. చట్టాలను అతిక్రమించే వారి పట్ల చట్ట పరిధిలో కఠినంగా వ్యవహరించాలని, అధికారుల పరిధిలో ఉన్న పోలీస్ స్టేషన్ లలో ఏం జరుగుతుందో ఎప్పటికప్పుడు పరిశీలించడంతో పాటు, ముందస్తూ సమాచార సేకరణ కలిగి ఉండాలని చెప్పారు. క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ ఓపిక, సహనంతో ప్రజలు ఇచ్చే ఫిర్యాదుల పరిశీలించి పూర్తిస్థాయిలో పోలీసు సేవలు అందించాలని తెలిపారు. ప్రోయాక్టివ్ పోలీసింగ్ ద్వారా నేర కార్యకలాపాలను నిరోధించే అవకాశం ఉంటుందని, యూనిఫారం, సాధారణ దుస్తులలో ఉన్న అధికారులు పోలీసు అధికారా లను ఉపయోగించి ప్రజల సమస్యలను పరిష్కరించడం ద్వారా నేరాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకున్న వారమవుతామని అన్నారు. విజిబుల్ పోలీసింగ్‌కు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని, దీంతో నేరాల నియంత్రణకు అడ్డుకట్ట వేయవచ్చునని వివరించారు. ఈ తనిఖీలో సీపీ వెంట పెద్దపల్లి డీసీపీ డాక్టర్ చేతన ఉన్నారు.





# ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసులకు ప్రోత్సాహకాలు

**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ - అధికారులతో నేర సమీక్ష సమావేశం నిర్వహించిన ఎస్పీ**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



రాజన్న సిరిసిల్ల జిల్లాలో నేరాల నియంత్రణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులు,సిబ్బందికి ప్రోత్సాహకాలు అందజేస్తామని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ వెల్లడించారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో అధికారులతో ఎస్పీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నేరాల నియంత్రణకు గ్రామాల్లో, పట్టణాల్లో ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహించాలన్నారు.జిల్లాలో నేరాలు జరుగుతున్న తీరు, ఎక్కువగా నేరాలు జరుగుతున్న ప్రాంతాలు గుర్తించి ఆయా ప్రాంతాల్లో ప్రతి రోజు సాయంత్రం సమయంలో గస్తీ ఏర్పాటుచేసి గమనించాలని, ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో ఉండి ముందస్తు నేర నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలనీ సూచించారు.అండర్ ఇన్వెస్టిగేషన్లో ఉన్న కేసులను త్వరగా పరిష్కరించాలని,పోక్సో, ఎస్సీ, ఎస్టీ,గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేయాలని ఆదేశించారు.ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండడంతో పాటు పూర్తి పారదర్శకంగా కేసును ఇన్వెస్టిగేషన్ చేయాలన్నారు. దొంగతనాలపై అధికారులు, సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించి నిఘాను పటిష్టం చేయాలని,దొంగతనం కేసుల చేదనలో భాగంగా అన్ని కోణాల్లో ప్లాన్ ఆఫ్ యాక్షన్, ఎస్ఓపి ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేసి కేసులు చేధించాలన్నారు. ప్రజలతో సత్సంబంధాలు ఏర్పరుచుకోని ఇన్ఫర్మేషన్ వ్యవస్థ పటిష్టం చేయాలని, శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజల్ని భాగస్వామ్యం చేయాలని అధికారులకు సూచించారు.జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ల పరిధిలో గంజాయి, పేకాట, పిడిఎస్ రైస్, గుడుంబా,ఇతర చట్ట వ్యతిరేకమైన నేరాలు, అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కేసులు నమోదు చేయాలని, ఇతర చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరించాలని అధికారులకు ఆదేశించారు.రోడ్డు ప్రమాదాలు జరగకుండా పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రతి రోజు డ్రంక్ అండ్ డ్రైవ్‌లు నిర్వహించాలని, ఓవర్ స్పీడ్, ట్రిపుల్ డ్రైవింగ్,మైనర్లు వాహనాలు నడుపుట లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించాలని అన్నారు.ఈ సమావేశంలో ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ లు కృష్ణ, మొగిలి, శ్రీనివాస్, వీరప్రసాద్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, ఎస్.ఐ లు, ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

# గణితానికి ఆరాధ్యుడు శ్రీ రామానుజన్

**సూర్య. ఇల్లంతకుంట**




గణితానికీ ఆరాధ్యుడు శ్రీరామానుజన్ అని ప్రధానోపాధ్యాయులు బోయిని తిరుపతి, బిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము రమేష్‌లు అన్నారు. శనివారం మండలంలోని పెద్ద లింగాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆవరణలో ఏర్పాటు చేసిన గణితానికి ఆరాధ్యుడైన శ్రీ రామానుజన్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులార్పించి జయంతి ని జరుపుకున్నారు.ఈ సందర్భంగా క్విజ్, ఫుడ్ ఫెస్టివల్, కార్యక్రమాలను విద్యార్థులచే నిర్వహించారు.ముందుగా క్విజ్ కాంపిటేషన్ ఐదు గ్రూపులుగా 1) ఆర్యభట్ట 2) భాస్కరుడు 3) శ్రీనివాస్ రామానుజన్ 4)పైథాగరస్ 5)శకుంతలా దేవి లుగా ఏర్పాటు చేశారు. క్విజ్ కాంపిటేషన్ పోటీలో శ్రీనివాస రామానుజన్ గ్రూపు ప్రథమ బహుమతి కీర్తి రిషిత 10వ తరగతి, ద్వితీయ బహుమతి దరిపల్లి హారిక (10వ )తృతీయ బహుమతి శకుంతలాదేవి, ఆర్యభట్ట పయ్యావుల వైష్ణవి (10వ ) గ్రూపులకు బహుమతులకు ఎంపిక అయ్యారు.అనంతరం విద్యార్థులచే తయారు చేయించిన 150 రకాల టి ఏల్ ఎం మేళా నిర్వహించగా సీనియర్ విభాగంలో ప్రథమ బహుమతి నేరెళ్ల దుర్గా మణికంఠ,ద్వితీయ బహుమతి పూసల జస్వంత్,తృతీయ బహుమతి కొడముంజ హిందు,జూనియర్ విభాగంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులకు రామంచ సుశాంత్,కొమ్మరాజుల నిత్యశ్రీ,ఎర్రాజు శ్రీశాంత్‌లు ఎంపిక కాగా,పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిరుపతి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులందరూ పాల్గొని విద్యార్థులకు, గణిత ఉపాధ్యాయురాలు ఏ.ఉమరాణి, కే.అంజలిలను అభినందించారు. గణిత ఉపాధ్యాయులు ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీ సరస్వతి శుభోదయం ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో నేషనల్ మ్యాథమెటిక్స్ డే

**సూర్య తంగళ్లపల్లి**




తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి శుభోదయం ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శ్రీనివాస రామానుజన్ పుట్టినరోజు సందర్భంగా మ్యాథమెటిక్స్ డే నిర్వహించారు.విద్యార్థులు ఫార్ములాలకు సంబంధించిన ప్రాజెక్టు వర్క్,గణితానికి సంబంధించిన సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఏం శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ 22 డిసెంబర్ 1887 సంవత్సరం లో జన్మించారాని, రేఖాగణితంలో తేల్స్ సిద్ధాంతం,పైథాగర సిద్ధాంతం, త్రికోణమితికి సంబంధించిన సూత్రాలు చెప్పారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాధవి,లతా రెడ్డి,ప్రైమరీ స్కూల్ ఇన్చార్జ్ పద్మశ్రీ, సందీప్, గిరిజ,సౌజన్య,వాణి,రమ్య,అనిత,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ సంబరాలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. పలు చర్చిల్లో చిన్నారుల నృత్యాలు, వక్తల ప్రసంగాలతో మార్మోగుతున్నాయి.క్రిస్మస్ వేడుకలు ముందస్తుగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఘనంగా ప్రారంభమయ్యాయి.సిరిసిల్ల బివై నగర్ బేతేస్తా చర్చిలో క్రీస్తు ఆరాధన ఉత్సవాలు ఘనంగా జరిగాయి.పాస్టర్ జాన్ ఐజాక్ ఆధ్వర్యంలో వేడుకలు అంబరాన్ని అంటాయి. బెత్లెస్తా చర్చిని ప్రత్యేకంగా అలంకరించి ఉత్సవాలు ఈ సందర్భంగా చిన్నారుల నృత్యాలు నాటకాలు ఆహుతలను ఈ సందర్భంగా పాస్టర్ జాన్ మానవాళికి శాంతి సందేశాన్ని అందించిన గొప్ప వ్యక్తి ఏసుక్రీస్తు అని కొనియాడారు.ఈ దేశంలో వివిధ మతాలు కులాలు ఉన్నప్పటికీ మనుషులంతా ఒకటేనని చాటి చెప్పేది బైబిల్ గ్రంథం అన్నారు.రాగదేశాలతో కొట్టుమిట్టాడుతున్న ఈ సమాజాన్ని శాంతి సన్మార్గంలో నడిపించే దిశగా క్రీస్తు బోధనలు దోహదపడుతున్నాయని పాస్టర్ జాన్ తెలిపారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల దీక్ష

**సూర్య వేములవాడ**




సమగ్ర శిక్ష ఉద్యోగుల దీక్ష 12వ రోజుకు చేరుకుంది. శనివారం సమగ్ర శిక్ష ఉద్యోగులు వేములవాడ నంది కమాన్ నుంచి రాజన్న ఆలయం వరకు పాదయాత్ర చేశారు. అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించారు. ప్రభుత్వం వారిని రెగ్యులర్ చేయాలని, అంతవరకు పే స్కేల్ అమలయ్యేలా చూడాలని రాజన్నను వేడుకున్నారు. గతంలో పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డికి తమ సమస్యలపై పూర్తి అవగాహన ఉందని, ఇచ్చిన హామీలో భాగంగా సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష అన్ని విభాగాలకు చెందిన ఉద్యోగులు పాల్గొన్నారు.

## యాసంగి ధాన్యాన్ని గుత్తే దారులకు త్వరగా అందించాలి

**- ఈ నెల 31లోగ అందచేయకపోతే చర్యలు**

**- అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్**

**సూర్య గంభీరావుపేట**



జిల్లా అధనపు కలెక్టర్ ఎన్. ఖీమ్యా నాయక్ శనివారం యాసంగి (రబీ ) 2022-23 సీజన్‌కి చెందిన వేలం వేసిన ధాన్యంను గంభీరావుపేట మండలంలో గల శ్రీ వేంకటేశ్వర ఇండస్ట్రీస్, లింగన్నపేట, లక్ష్మి నారాయణ ఇండస్ట్రీస్, లింగన్నపేట వాయుపుత్ర రైస్ మిల్, కొత్తపల్లి మిల్లులనుఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ విషయంపై మిల్లర్లకు వారి వద్ద ఉన్న యాసంగి ధాన్యం గుత్తేదారులకు ఈ నెల 31 లోగా అందచేయాలని లేని యెడల చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని ఆదేశాలు జారీ చేశారు.వీరి వెంట జిల్లా పౌర సరఫరాల అధికారి పి. వసంత లక్ష్మి, డిప్యూటీ తహసిల్ధర్ (సివిల్ సప్లయ్) నవీన్ కుమార్, మండల తహసీల్దార్ భూపతి ఉన్నారు.

## లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**సూర్య సిరిసిల్ల టౌన్**




సిరిసిల్ల పట్టణం 36వ వార్డు వెంకంపేటకు చెందిన జి.శ్రావణి, ఆర్.రాజలింగంలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను స్థానిక కౌన్సిలర్ కల్లూరి రాజు లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ కల్లూరి రాజు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రులలో చికిత్స పొందిన పేదలకు ముఖ్య మంత్రి సహాయనిధి ఒక వరం లాంటిదని,పేద ప్రజల సంక్షేమమే ప్రధాన ఆశయంగా ముఖ్యమంత్రి సహాయనిధి ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.లబ్ధిదారులు మాట్లాడుతూ మాజీ మంత్రి ఎమ్మెల్యే కేటీఆర్,కౌన్సిలర్ కల్లూరి రాజులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గడ్డం వెంకటేష్, ఎర్రం మల్లయ్య స్వామి,ఎర్రం మల్లయ్య,కళ్లెపెల్లి రమేష్,కొక్కుల నర్సయ్య,సిరిగిరి శేఖర్,గాజెంగి అశోక్,కొండి రాజు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సాగునీరందించడమే ప్రభుత్వ లక్ష్యం

**- మాజీ ఎంపిపి. వూట్కూరి వెంకటరమణారెడ్డి**

**- అన్నపూర్ణ(అనంతగిరి) రిజార్వాయర్ నుండి నీటి విడుదల**

**సూర్య. ఇల్లంతకుంట**



రైతులకు సాగు నీరందించడమే ప్రభుత్వ లక్ష్యమని మాజీ ఎంపిపి వూట్కూరి వెంకటరమణారెడ్డి అన్నారు. శనివారం అనంతగిరి జలాశయం నుండీ నీటిని విడుదల చేయించిన మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపెల్లి సత్యనారాయణకు రైతులు, నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతగిరి రిజర్వాయర్ నుంచి నీటిని వెంటనే విడుదల చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ నీటి పారదల శాఖ అధికారులకు ఆదేశించడంతో కాలువ ద్వారా నీటిని విడుదల చేశారు. సోమవారం పేట గ్రామానికి చెందిన రైతులు, మాజీ ఎంపీపీ శ్రీ వుట్కూరి వెంకటరమణారెడ్డి దగ్గరికి వెళ్లి పంట పొలాలకు నీరు అందించాలని కోరగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా దీంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే నీటిపారుదల శాఖ అధికారులతో మాట్లాడి నీటిని విడుదల చేశారు.నీటిని విడుదల చేయించిన ఎమ్మెల్యే మాజీ ఎంపీపీ రమణారెడ్డిలకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఏకగ్రీవంగా టిజిఓ రాష్ట్ర కమిటీ 28 సభ్యుల ఎంపిక

**-సిరిసిల్ల జిల్లా టిజిఓ అధ్యక్షుడు దేవానంద సమరసన్**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



హైదరాబాద్ తెలంగాణ గెజిటెడ్ అధికారుల సెంటర్ల కమిటీ కార్యాలయంలో రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో నూతనంగా రాష్ట్ర కమిటీ సభ్యుల ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికలలో ఇతర 28 మంది కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని జిల్లాల అధ్యక్షులు పాల్గొని సెంట్రల్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు నూతనంగా ఎన్నికైన బాడి సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల అధ్యక్షులు దేవానంద్ సమరసేన, రాష్ట్ర సెంట్రల్ కమిటీ అధ్యక్షులు కార్యదర్శి కమిటీ సభ్యులను సత్కరించారు. రాష్ట్రంలోని 33 జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు పోరం అధ్యక్షులు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులను విస్మరిస్తే జైలుకే

## - జగిత్యాల ఆర్డీవో మధుసూదన్

**సూర్య జగిత్యాల**

వయోవృద్ధులైన కన్న తల్లిదండ్రుల పోషణ, సంరక్షణ బాధ్యత పిల్లలదేనని విస్మరిస్తే శిక్షార్హులేనని, జైలు శిక్ష, జరిమానా తదితర చట్టపరమైన చర్యలు తప్పవని జగిత్యాల ఆర్డీవో, వయో వృద్ధుల ట్రిబ్యునల్ చైర్మన్ పి.మధుసూదన్ హెచ్చరించారు. శనివారం ఆర్డీవో ఛాంబర్లో వయోవృద్ధుల పోషణ, సంరక్షణ చట్టం సెక్షన్ 2(బీ),సెక్షన్ 4(1), సెక్షన్ 24 కింద నమోదు అయిన కేసుల్లో కొడుకులు, కోడళ్ళు, కూతుర్లు, మనుమలు ఆర్డీవో ట్రిబ్యునల్ కోర్టు ముందు విచారణకు హాజరయ్యారు. విచారణల్లో పెగడపల్లి మండలం దివికొండ గ్రామానికి చెందిన ఏను గందుల వెంకటి, పెగడపల్లి మండలం మ్యాక వెంకయ్యపల్లి



గ్రామానికి చెందిన మ్యాక సుగుణ మ్మ,జగిత్యాల పట్టణంకు చెందిన బొల్లారపు నర్సమ్మల ఫిర్యాదులపై వారి కొడుకులను, కూతుర్లను, కోడళ్లను ఆర్డీవో విచారించారు. తమ కుమారుల నుంచి పోషణ,వైద్య ఖర్చులు ఇప్పిం చాలనే కేసుల్లో అవృద్ధుల తరపున సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ తన వాదనలు ఆర్డీవోకు వినిపించారు. కొడుకులు, కోడళ్ళకు, ఆర్డీవో కౌన్సెలింగ్ చేశారు. అనంతరం ఆర్డీవో ఫిర్యాదుదారుల, కొడుకుల, కోడళ్ల, కూతుర్ల, వాంగ్మూలంలను విని సాక్ష్యా ధారాలను పరిశీలించారు. అనంతరం సంరక్షణ చట్టం 2007 సెక్షన్ 24 ప్రకారం వృద్ధులైన తల్లిదండ్రులను పోషించక నిరాధరిస్తు వేధింపులకు గురిచేస్తున్న వారికి, నోటీసులు ఇచ్చినా హాజరు కాని వారికి, తీర్పులు పాటించని వారికి 6 నెలల వరకు జైలు శిక్ష తో పాటు జరిమాన విధించే వీలుందని కొడుకులను,కోడళ్లను, కూతుర్లను హెచ్చరిస్తూ తల్లిదండ్రుల పోషణకు, సంరక్షణకు ఆర్డీవో ఆదేశించారు. ఈ విచారణలో ఆర్డీవో కార్యాలయ ఏవో. తఫజుల్ హుస్సేన్, కౌన్సెలింగ్ ప్రతినిధులు గౌరిశెట్టివిశ్వనాథం, వెల్ముల ప్రకాష్ రావు, సీనియర్ సహాయకురాలు పద్మజ, ఎఫ్.ఆర్.ఓ.కొండయ్య తదితరులున్నారు.

# మ్యాథమెటిక్స్‌తో విద్యార్థుల ప్రగతి

## -మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు

**సూర్య మెట్‌పల్లి**

మ్యాథమెటిక్స్ విద్యార్థులను ఉన్నత స్థానాలకు తీసుకువెళ్తాయని మ్యాథమెటిక్స్ తో విద్యార్థుల ప్రగతి ఆధారపడి ఉన్నదని కోరుట్ల మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అన్నారు. పట్టణంలోని నిఖిల్ భరత్ కాన్వెంట్ హై స్కూల్ లో నేషనల్ మ్యాథమెటిక్స్ డే సందర్భంగా నిర్వహించిన మ్యాథమెటిక్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ మ్యాథమెటిక్స్ సబ్జెక్ట్ అనేది ప్రతి మనిషి జీవితంలో అవసరం ఉన్న సబ్జెక్ట్ అని మ్యాథమెటిక్స్ లేకుండా మనిషి ప్రగతి ఉండదని అందరు లెక్కల పట్ల శ్రద్ధ వహించి మాథ్స్ బాగా నేర్చుకోవాలని సూచించారు. 170 మ్యాథమెటిక్స్ ఎగ్జిబిట్ తాయారు చేసిన విద్యార్థులను గైడ్



చేసిన ఉపాద్యాయులను అభినందించారు. పిల్లలకు పాఠాలతో పాటు ఇలాంటి ప్రాక్టికల్ ప్రదర్శనలు నిర్వహిస్తున్న పాఠశాల కరెస్పాండెంట్ వి బి మహర్షిని అభినందించారు, పాఠశాల కరెస్పాండెంట్ మాట్లాడుతూ శ్రీనివాస్ రామానుజన్ ఒక మ్యాథమెటిక్స్ మేధావి అయిన మ్యాథమెటిక్స్ లో ఇన్వెన్షన్స్ చేసాడని నంబర్ థియరీ, ఇన్ఫినిట్ సిరీస్ కంటిన్యుడ్ ఫ్రాక్షన్స్ మరియు మ్యాథమెటిక్స్ అనాలసిస్ కనిపెట్టి మ్యాథమెటిక్స్ లో ఒక విప్లవం తెచ్చాడు, ప్రతి విద్యార్థి మాథ్స్ పట్ల శ్రద్ధ వహించి మాథ్స్‌లో ప్రావిన్యాన్ని సంపాదించాలని కోరారు. మున్సిపల్ చైర్ పర్సన్ రణవేణి సుజాత సత్యనారయణ మాట్లాడుతూ నిఖిల్ భరత్ పాఠశాల పాఠాలతో పాటు మంచి వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించడంలో చాల ముందున్నదని కొనియాడారు ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర రావు, పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షులు ద్యావనపెల్లి రాజారామ్, జియా హుల్లాక్, అంగడి పురుషోత్తం, హెడ్మిస్ట్రేస్ చౌకి అనిత, రాధా, స్వరూప, శ్రీనివాస్ పి.ఇ.టి. లు స్వామి, రాజ్ కుమార్, ప్రశాంత్‌లు పాల్గొన్నారు.

## హాస్టళ్లను తనిఖీ చేసిన మున్సిపల్ కమిషనర్

**సూర్య ధర్మపురి**



మండల కేంద్రంలోని పలు హాస్టల్లను మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఆదేశాల మేరకు ధర్మపురి మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ఎస్సీ, బీసీ హాస్టల్ లను తనిఖీ చేసి హాస్టల్లో కామన్ డైట్ ప్లాన్, రోజువారి భోజన వసతులు, సమతుల్యమైన ఆహారం, పోషక ఆహారం పైన విషయాలు అడిగి తెలుసుకున్నారు. వంట గది, స్టోరేజ్ గదిని తనిఖీ చేశారు వీరితోపాటు సానిటరీ ఇన్స్పెక్టర్ గంగాధర్ పాల్గొన్నారు.

## పాఠశాల గ్రంథాలయాన్ని ప్రారంభించిన జిల్లా విద్యాధికారి

**సూర్య ధర్మపురి**




మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నూతనంగా గ్రంథాలయాన్ని జిల్లా విద్యాధికారి రాము శనివారం ప్రారంభించారు. ఉపాధ్యాయులు గొల్లపల్లి గణేశ్ విజ్ఞప్తి మేరకు హైదరాబాద్‌కు చెందిన వసంత టూల్స్ అండ్ క్రాఫ్ట్స్ రేణుక దయానంద రెడ్డిలు 30 వేల రూపాయల విలువ గల పుస్తకాలు, ఒక బీరువాను పాఠశాలకు అందజేశారు. ఈ సందర్భంగా విద్యాధికారి దాతలను అభినందిస్తూ, విద్యార్థులు ఈ పుస్తకాల ద్వారా మంచి జ్ఞానాన్ని పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సీతలక్ష్మి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెండ్యాల మహేందర్, కొలిచాల శ్రీనివాస్, ఉపాధ్యాయులు కాసర్ల నరసింహ మూర్తి, గొల్లపెల్లి గణేశ్, జ్యోతి, వంశి, రమేష్, శివ ప్రసాద్ పాల్గొన్నారు.

## సెయింట్ థెరిసా హై స్కూల్ లో ముందస్తు క్రిస్మస్ వేడుకలు

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణం లోని సెయింట్ థెరిసా హై స్కూల్‌లో శనివారం ముందుస్తు క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను పురస్కరించుకొని పాఠశాల నిర్వాహకులు యేసు క్రీస్తు జనన వృత్తాంతంకు సంబంధించి వేషధారణలను చిన్నారుల చేత ప్రదర్శించారు. మరియమ్మ, ఏసుక్రీస్తు, క్రిస్మస్ ట్రీ, క్రిస్మస్ తాత, గొర్రెల కాపర్లు, జ్ఞానుల అలంకరణలు చిన్నారుల చేత ప్రదర్శించారు. అనంతరం భారీ కేకులు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఏ ఆర్ సి జాన్ రాబర్ట్, ప్రిన్సి పాల్ ఏ మోనా శ్రీలత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మాల సంఘం నూతనభవన ప్రారంభోత్సవం

**సూర్య కోరుట్ల రూరల్**

మండలంలోని సంగెం గ్రామంలో నూతనంగా నిర్మించిన మాల సంఘం నూతనభవన నిర్వహించారు. గృహ ప్రవేశం కార్యక్రమంలో జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, బీఆర్ఎస్, నాయకులు మాల సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## బేటి బచావో బేటి పడావో పథకంపై అవగాహన

**సూర్య జగిత్యాల అర్బన్**



మహిళ సాధికారత ఆద్వర్యంలో బేటి బచావో బేటి పడావో పథకంలో భాగంగా, జగిత్యాల రూరల్ లక్షిపూర్ గ్రామం స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ మీటింగ్ సందర్భంగా శనివారం పేరెంట్స్‌కి, పిల్లలకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత గురించి, భేటీ బచావో బేటి పడావో పథకం గురించి, ఆడపిల్ల చదువు యొక్క ప్రాముఖ్యత గురించి, గుడ్ టచ్ బ్యాడ్ టచ్‌ల గురించి, మొబైల్ సోషల్ మీడయా దుష్ప్రభావం గురించి వివరించారు. బాల్యవివాహాల నిషేధ చట్టం మహిళ రక్షణ చట్టాల గురించి వివరించడం జరిగింది. హెల్ప్ లైన్ నెంబర్స్ 100,112,181,14567,1098,1930 సఖి సేవలు, అంగన్వాడి సేవలు, చైల్డ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్స్, సీనియర్ సిటిజన్స్ సైబర్ క్రైమ్ గురించి దాని వల్ల జరిగే నేరాల గురించి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళ సాధికారత కేంద్రం టీం స్వప్న, గౌతమి,హేమ, హెడ్ మాస్టర్ సరోజన, ఉపాధ్యాయ బృందం, పేరెంట్స్ పాల్గొన్నారు.

## కేంద్ర హెూం మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో కేంద్రమంత్రి అమిత్ షా దిష్టిబొమ్మను మాల మహానాడు ఆధ్వర్యంలో శనివారం దహనం చేశారు. పార్లమెంటు సాక్షిగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గురించి అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా అమిత్ షా దిష్టి బొమ్మను దహనం చేసినట్లు మాల మహానాడు నాయకులు తెలిపారు. అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి దిష్టిబొను దహణం చేశారు. దిష్టిబొమ్మ దహణాన్ని ఎస్సై సందీప్ అడ్డుకున్నారు. మరోసారి ఇలాంటి చర్యలకు పాల్పడితే ఢిల్లీలోని అమిత్ షా ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల అధ్యక్షులు కాయిత రాజ, గుమ్మడిసత్యం, నర్సింగారావు, మురళీ, శేఖర్, గంగరాజం,కర్నాకర్,రాకేష్, నరేష్,సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా చూడాలి

### - జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్

**సూర్య జగిత్యాల**



తాగునీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా చూడాలని జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఫీల్డర్ బెడ్‌ను మున్సిపల్ చైర్ పర్సన్, మున్సిపల్ కమిషనర్ చిరంజీవి తో కలిసి పరిశీలించారు. తీన్ ఖని పరిసర ప్రాంతాల్లో త్రాగునీటి సరఫరా సరిగా రావడం లేదని ప్రజలు మున్సిపల్ చైర్ పర్సన్ దృష్టికి తీసుకురగా వెంటనే స్పందించిన ఛైర్పర్సన్ అధికారులతో పరిశీలించారు. ప్రతీ రోజు తాగునీటి సరఫరాను పర్యవేక్షిస్తూ ప్రజలకు ఎక్కడ, ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని ఆదేశించారు. ఎక్కడైనా పైప్ లైన్లు ఇబ్బందులు ఉంటే మరమత్తులు చేపట్టి త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ప్రజలకు త్రాగునీటి సరఫరా అందించాలని పేర్కొన్నారు. ప్రతీ నల్లా కనెక్షన్‌కు సమృద్ధిగా తాగునీరు సరఫరా చేయాలని, నీటి సరఫరా విషయంలో ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతీ ఇంటికి తాగునీరు అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి.చిరంజీవి,స్థానిక కౌన్సిలర్ బాలే శంకర్,కౌన్సిలర్ నక్క జీవన్, ఏఈ శరణ్ మున్సిపల్ సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

## జనవరి 2న
## శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో టెండర్లు

**సూర్య బీర్పూర్**

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానంలో జనవరి 2న టెండర్లు నిర్వహించనున్నట్టు కార్య నిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 7 నుండి 19 వ తేదీ వరకు స్వామివారి జాతర బ్రహ్మోత్సవాల సందర్భంగా వివిధ వ్యాపారాలు చేసుకొనుటకు ఆసక్తి గల వారు టెండర్లలో తగిన ధరావత్తు సొమ్ముతో పాల్గొనాలని, పూర్తి వివరాలకు దేవస్థానంలో సంప్రదించాలన్నారు.

# ధ్యానంతో మానసిక ఆరోగ్యం, శారీరక దృఢత్వం

**- శాంతి, ఐక్యత, కరుణను పెంపొందించే శక్తి ధ్యానానికి ఉంది**

**- రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్**

**సూర్య-గోదావరిఖని**



ధ్యానం వల్ల మానసిక ఆరోగ్యంతో పాటు శారీరక దృఢత్వం ఏర్పడుతుందని, రోజువారీ జీవితంలో ఒత్తిడిని తగ్గించడంతో పాటు మానసిక ప్రశాంతతను పెంపొందించే ధ్యానం పోలీసుల దైనందిన జీవితం ఒక భాగం కావాలని రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ అన్నారు. డిసెంబర్ 21 ప్రపంచ ధ్యాన దినోత్సవంగా ఐక్యరాజ్యసమితి ప్రకటించడంతో రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు శనివారం ఇక్కడి పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో తొలి ధ్యాన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆర్గనైజేషన్ వాలింటీర్స్ రామ్ మోహన్ బండా, ఓం ప్రకాష్ నిర్వహించిన మెడిటేషన్‌లో స్థానిక పోలీసు అధికారులతో కలిసి సీపీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ఐరాస నిర్వహించే ప్రతి దినోత్సవానికి ఏటా ఒక నేపథ్యం (థీమ్)ను ఎంచుకోవడం జరుగుతుందని, ఈ ఏడాది మెడిటేషన్ డే థీమ్‌గా 'ఇన్నర్ పీస్- గ్లోబల్ హార్మోని' (అంతర్గత శాంతి- ప్రపంచ సామరస్యం)ను నిర్ణయించారని తెలిపారు. సాయుధ పోరాటాలు, వాతావరణ సంక్షోభాలు, వేగవంతమైన సాంకేతిక పురోగతి వంటి ప్రపంచ సవాళ్లను ఎదుర్కొనే సమయాల్లో ధ్యానం శాంతి, ఐక్యత, కరుణను పెంపొందించడానికి శక్తివంతమైన మార్గం అని వివరించారు. ప్రతిరోజు ధ్యానం చేయడం ద్వారా పోలీసు అధికారులు, సిబ్బందికి మానసిక ప్రశాంతత కలుగుతుందని, పోలీస్ విధులలో చాలా రకాల ఒత్తిడికి, మానసిక, శారీరకంగా శ్రమకు గురి కావడం జరుగుతుందని, వీటిని అధిగమించాలంటే ధ్యానం ఒక్కటే మార్గమని చెప్పుకొచ్చారు. ధ్యానం, ప్రాణాయామం, సుదర్శన క్రియ యోగా చాలా ముఖ్యమైనవని, ఇవి అన్ని రకాల ఒత్తిడి, బాధలను తొలిగిస్తాయని, వీటి ఫలితంగా పని చేస్తున్నప్పుడు ఎంతో ఉత్సాహం, ఉల్లాసం, ఫ్రెష్ గా ఉన్నట్లుగా అనిపిస్తుంది అన్నారు. ఈ సందర్భంగా ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆర్గనైజేషన్ వాలంటీర్లు ధ్యానం చేయడం వల్ల కలిగే ప్రయోజనాలు, ధ్యానం ఏ విధంగా చేయాలి, ఎప్పుడు చేయాలి, నియమ నిబంధనలు తదితర అంశాల గురించి అధికారులకు సిబ్బందికి అవగాహన కల్పించారు. ఇంకా ఈ కార్యక్రమం లో కమిషనరేట్ అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఏఓ శ్రీనివాస్, ఆర్ఐ లు శ్రీనివాస్, సంపత్, మల్లేశం, సూపరింటెండెంట్ ఇంద్రసేన రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

**సూర్య మంథని**



మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్తున్న మున్సిపల్ కార్మికులను మంథని పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి కార్మికులను కలిసి, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు చలో హైదరాబాదుకు వెళుతున్న మున్సిపల్ కార్మికులను ముందస్తుగా అక్రమంగా అరెస్టు చేయడానికి తీవ్రంగా ఖండిస్తూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా పాలన పేరుతో కార్మికులపై ఉక్కు పాదం మోపుతున్నారని ఆయన విమర్శించారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని, మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించే వరకు పోరాటాలు కొనసాగిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అరెస్ట్ అయిన వారిలో చిప్పకుర్తి చందు, సింగారపు గట్టయ్య, మల్లేష్, జంపయ్య, అశోక్, సమ్మయ్య, దేవేందర్, రాజేందర్, భాగ్య, సుక్కమ్మలు ఉన్నారు.

## ఆపిల్ కిడ్స్ పాఠశాలలో రామానుజన్ జయంతి వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండల కేంద్రంలోని ఆపిల్ కిడ్స్ పాఠశాలలో గణిత మాంత్రికుడు శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు.పాఠశాల కరస్పాండెంట్ చదువు వెంకటరెడ్డి రామానుజన్ చిత్రపటానికి పూలమాలవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులు గణిత ప్రాజెక్ట్ వర్క్ చేసుకొని వివిధ గణితంలో ఉన్నటువంటి ఇన్స్ట్రుమెంట్ చేసుకొని రావడం జరిగింది అనంతరం పాఠశాలలో గణిత బోధన చేస్తున్నటువంటి శ్రీమతి రాజమణి పాఠశాల కరస్పాండెంట్ మరియు ఉపాధ్యాయ బృందం శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో పాఠశాల బృందం భూలక్ష్మి, గౌతమి, జేబా, ఫౌజియా, చామంతి, రజిత తదితరులు పాల్గొన్నారు.

## ఇంగ్లీష్ టీచర్ పోస్టుకు దరఖాస్తుల స్వీకరణ

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి కాలరీస్ ఉన్నత పాఠశాల సెక్టార్-3, 8 ఇంక్లైన్ కాలనీ నందు తాత్కాలిక పద్ధతి న ఇంగ్లీష్ బోధించుటకు టీచర్స్ నుంచి దరఖాస్తులు ఆహ్వానించడం జరుగుతుందని పాఠశాల కరెస్పాండంట్ & డీజీఎం పర్సనల్ ఏరియా అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. 2024-25 విద్యా సంవత్సరానికిగాను ఇంగ్లీష్ బోధించుటకు బి.ఏ/ఏంఏ( ఇంగ్లీష్), బి.ఈ.డి చేసిన అర్హతలు కలిగిన అభ్యర్థులు ఈ నెల 30వ తేదీలోగా దరఖాస్తులు పాఠశాల హెడ్ మాస్టర్‌కి సమర్పించాలని వారు తెలిపారు.

## గౌటడ్డిపేట ఎల్లమ్మ గుడిలో బంగారము, వెండి, నగదు చోరీ

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలంలోని గౌరెడ్డిపేట గ్రామంలోని గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగులు గుడిలో గల హుండిలో సుమారుగా 5000 రూపాయల నగదు,ఆరు తులాల వెండి,బంగారం చోరీ చేసి హుండీని సమీపంలో వదిలి వెళ్ళినట్లు గౌడ సంఘము నాయకులు పేర్కొన్నారు. సంఘటనపై పెద్దపల్లి పోలీస్ స్టేషన్‌కు సమాచారము అందించినట్లు గ్రామ గౌడ సంఘ నేతలు బండారి తిరుపతి గౌడ్, శ్రీరాముల శంకరయ్య గౌడ్ తెలిపారు.

## సర్కారు బడుల్లో 'ఫుడ్ ఫెస్టివల్'

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం గంగారం ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో తెలంగాణ ఆహార ఉత్సవ కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫుడ్ ఫెస్టివల్ పేరుతో సర్కార్ బడుల్లో ఈనెల 21న నిర్వహించే పేరెంట్, టీచర్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు తయారుచేసిన పిండివంటలు మైమరిపించే రుచులతో ఊరించాయి. విద్యార్థులు పలు రకాల పిండివంటలను ఉపాధ్యాయులతో పాటు, వారి తల్లిదండ్రులు విక్రయించారు, ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన పిండి వంటలను రుచిచూసిన పలువురు అభినందించారు.సర్వ పిండి, సకినాలు, నువ్వుల లడ్డు, మక్క గారెలు, రాగి లడ్డు, ఆకుకూరలు వంటి ఆహార అర్థాలు ఎంతో తీపిగా ఉన్నాయి. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రావణ్ రెడ్డి ఉపాధ్యాయులు ముంజాల హరికృష్ణ గౌడ్, రజిత, బ్రహ్మం, భాగ్యలక్ష్మి, ఫాతిమా, స్వరూప తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నగదు పురస్కారం అందజేత

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-2 ఏరియా ఐఇడి విభాగంలో పనిచేస్తున్న జనరల్ మజ్దూర్ రాంసాగర్ ని ఎస్ఓటు జీఎం ఏం.రాముడు వారి ఛాంబర్ నందు అభినందించి నగదు బహుమతి మరియు ప్రశంస పత్రం అందజేశారు.ఐఇడి విభాగంలో ఏరియాకు సంబంధించిన ఉత్పత్తి ఉత్పాదకత వివరాలు ఎప్పటికప్పుడు సమయానుసారం అందిస్తూ ఆర్జీ-2 ఏరియా అభివృద్ధిలో భాగమైనందుకు వారు అభినందించారు.నిబద్ధతతో పనిచేసే ఉద్యోగికి ఎప్పుడు గుర్తింపు ఉంటుందని ఎస్ఓటు జీఎం ఏం.రాముడు అన్నారు. ఈ కార్యక్రమములో ఐఇ డిజిఎం మురళీకృష్ణ పాల్గొన్నారు.

## మదర్ తెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో ఫుడ్ కార్నివాల్ అండ్ గేమ్ ఎక్స్పో

**సూర్య-పెద్దపల్లి రూరల్**



స్థానిక మదర్ తెరిసా ఇంజనీరింగ్ కళాశాల లో ఫుడ్ కార్నివల్ అండ్ గేమ్ ఎక్స్పో విజయవంతంగా నిర్వహించారు. శుక్రవారం పట్టణం నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో విద్యార్థులు అధ్యాపకులు మరియు సందర్శకులు హాజరయ్యారు.ఫుడ్ కార్నివల్ విభిన్న రకాల వంటలను కలిగి ఉండి గేమ్ ఎక్స్పోలో అత్యధిక గేమింగ్ సాంకేతికతను ప్రదర్శించారు.ఇందులో 60 ఫుడ్ స్టాల్స్ సంప్రదాయ రుచికరమైన వంటకాల నుండి ఆధునిక ఫ్యూజన్ వంటకాలు అందించారు. గేం ఎక్స్పోలో అదే సమయంలో సరికొత్త గేమింగ్ టెక్నాలజీని ప్రదర్శించి మరియు ఉత్తేజ కరమైన మెదడుకు పదను చేసేటువంటి పోటీలను ప్రదర్శించారు.ఈ సందర్భంగా కాలేజ్ ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఈవెంట్ విజయంతో మేము సంతోషిస్తున్నామని, ఈ కార్యక్రమం మా విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించడానికి మరియు సందర్శకులకు వినోద భరితంగా ఆనందించడానికి ఒక ప్రత్యేక వేదికను అందించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ టి.శ్రీనివాస్, అకౌంట్ ఆఫీసర్ పడాల పవన్ కుమార్, అకాడమిక్ ఇంచార్జ్ ఇజాజ్ ఖాన్,విభాగాధిపతులు శశికాంత్,అనిల్ భరత్, హర్షియా, అధ్యాపకులు నవ్య,దీపిక,శ్రావణి,కార్తీక్,రమేష్ మొదలగువారు పాల్గొన్నారు.

## పోత్కపల్లి లో వరల్డ్ మెడిటేషన్ డే

**సూర్య ఓదెల**

మండలంలోని పోత్కపల్లి గ్రామంలో వరల్డ్ మెడిటేషన్ డేని నిర్వహించారు. ఈ సందర్భంగా యోగ నిపుణుడు దొడ్డే అవినాష్ ఆధ్వర్యంలో ధ్యాన శిక్షణ తరగతులు నిర్వహించారు. ఆయుష్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించగా కార్యక్రమానికి ఆశ వర్కర్లు,డాక్టర్ ప్రభాకర్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధ్యానం వల్ల ఒత్తిడి, ఆందోళనలు తగ్గుతాయని, మెరుగైన భావోద్వేగాల లో సమతుల్యత ఉంటుందని,మానసిక ప్రశాంతతతో పాటు మంచి నిద్ర, శారీరక ఆరోగ్యం కలుగుతుందని ఆయన అన్నారు.

## మంత్రి ఆదేశాలతో రూ.2.50 లక్షల ఎల్ఓసీ మంజూరు

**సూర్య, సెంటినరీ కాలనీ**



తెలంగాణ రాష్ట్ర ఐటి & పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంథని నియోజకవర్గంలోని పాలకుర్తి మండలం బామ్లు నాయక్ తండా గ్రామానికి చెందిన ఇస్లావత్ బుజ్జికి రూ. 2,50,000/- ఎల్ఓసీ మంజూరు చేసి ఇప్పించారు. బామ్లు నాయక్ తండ గ్రామానికి చెందిన ఇస్లావత్ బుజ్జి నిమ్స్ ఆస్పత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకి తెలుపగా వెంటనే సిఎంఆర్ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం వీరికి రూ. 2,50,000/- ఎల్ఓసీ మంజూరు చేయి ంచి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు వారికి హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందచేయడం జరిగింది. ఎల్ఓసీ మంజూరు చేయించి అండగా నిలిచిన మంత్రి శ్రీధర్ బాబుకి బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్పుర్ మండల కేంద్రంలోని అంగడి బజార్ కేంద్రంలో శనివారం బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మచ్చ గిరి రాము ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. కరీంనగర్ మెడికేర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో వివిధ వైద్య పరీక్షలను నిర్వహించారు. అలాగే రోగులకు మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మెడ్ కేర్ హాస్పిటల్ డాక్టర్లు, సీఈఓ ఆర్ ఎస్ పి రెడ్డి క్యాంపు ఇంచార్జ్ గజవెల్లి గణేష్, వైద్య సిబ్బందితో పాటు బీజేపీ మండల అధ్యక్షుడు జంగంపల్లి అజయ్, చత్రపతి శివాజీ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు జంగపల్లి శ్రీనివాస్, అలాగే బిజెపి, బీజేవైఎం, చత్రపతి శివాజీ యువసేనలతో పాటు తదితరులు నాయకులు పాల్గొన్నారు.

# ప్రైడ్ ఆఫ్ ది నేషన్ అవార్డు అందుకున్న డాక్టర్ ప్రదీప్‌కుమార్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఆసియా టు డే ఇండియా సంస్థ వైద్యరంగంలో ఉత్తమ అత్యాధునిక వైద్య సేవలు అందిస్తున్న హాస్పిటల్‌కు ప్రతి సంవత్సరం అందజేసే ప్రైడ్ ఆఫ్ ది నేషన్ అవార్డును కరీంనగర్‌లోని శ్రీసాయి లైఫ్‌లైన్ మల్టీస్పెషాలిటి హాస్పిటల్‌కు 2024 సంవత్సరానికిగాను లభించింది. ఈ అవార్డుల ప్రధానోత్సవం శనివారం హైదరాబాద్‌లో ఆ సంస్థ నిర్వహించగా శ్రీసాయి లైఫ్‌లైన్ మల్టీస్పెషాలిటి హాస్పిటల్ చైర్మెన్, లాపరోస్కోపిక్ సర్జన్ డాక్టర్ ప్రదీప్‌కుమార్ చిట్టుమల్ల, మాజీ మంత్రి, బీజేపీ నాయకులు ఈటల రాజేందర్, మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు సమక్షంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్‌వర్మ చేతుల మీదుగా అందుకున్నారు. వైద్యరంగంలో ఆధునిక చికిత్సలని ముఖ్యంగా మినిమల్ ఇన్వాసివ్ సర్జరీ (లాపరోస్కోపిక్, లేజర్ సర్జరీ) ని మారుమూల ప్రాంతంలోని పేద ప్రజలకు ప్రదీప్‌కుమార్ అందిచడం అభినందనీయమని ఈ సందర్భంగా గవర్నర్ ఆయనను అభినందించారు ఈ కార్యక్రమంలో హాస్పిటల్ ముఖ్య కార్యానిర్వాహణాధికారి డాక్టర్. కంచన్ తదితరులు పాల్గొన్నారు.






# అంకెలతో చెట్టు బొమ్మ

జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా హుజురాబాద్ జెడ్పి బాలికల సెకండరీ పాఠశాలలో సంఖ్యలతో చెట్టు బొమ్మ వేసిన చిన్నారులు.

(సూర్య, హుజురాబాద్)



# ప్రశాంతంగా ముగిసిన నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశం.

## - 6 గ్రామాల విలీనం పై సర్వ సభ్య సమావేశంలో చర్చ... వ్యతిరేకిస్తూ సభ్యుల తీర్మాణం

## - సభ్యుల తీర్మాణం ప్రకారం... ప్రభుత్వం పునరాలోచన చేయాలి: మేయర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

5 గ్రామాలు 1 మున్సిపాలిటీ ని రాష్ట్ర ప్రభుత్వం నగరపాలక సంస్థ లో విలీనం చేసే ఆలోచనను విరమించుకోవాలని కోరుతూ పాలకవర్గం సభలో ఏకగ్రీవంగా తీర్మాణం చేయడం జరిగిందని మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ సాధరణ సర్వ సభ్య సమావేశం శనివారం రోజు ప్రశాంతంగా జరిగింది. నగర మేయర్ యాదగిరి సునీల్ రావు అధ్యక్షతన, కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ సమక్షంలో జరిగిన ఈ సమావేశంలో పలు ఎజెండా అంశాల పై పాలకవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. జీరో అవర్ (ప్రశ్నోత్తరాల సమయం) లో పాలకవర్గ సభ్యులు డివిజన్ వారిగా ప్రజా సమస్యలు అభివృద్ధి అంశాల పై సుదీర్ఘంగా చర్చించారు. పలు పెండింగ్ అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యసను సభ దృష్టికి తెచ్చారు. సభ దృష్టికి తెచ్చిన ప్రతి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం చట్ట సభలో చేసిన విలీన గ్రామాల అంశం పై పునరాలోచన చేసి...దాన్ని విరమించుకోవాలని సభలో ఏకగ్రీవంగా పాలకవర్గ సభ్యులు తీర్మాణం చేశారని తెలిపారు. గతంలో కలిగిన 8 గ్రామాల విలీనం తో నగరపాలక సంస్థ విస్తీర్ణం 65 పెరిగింది కాబట్టి మల్లీ 6 గ్రామాలను విలీనం చేస్తే 150 కి. మీ విస్తీర్ణం పెరిగి ప్రజలకు ఇబ్బందులు వస్తాయని సభలో చర్చించారని తెలిపారు. నగరపాలక సంస్థ లో అభివృద్ధి కి సరైన నిధులు లేక...గతంలో విలీనం చెందిన 8 గ్రామాల ప్రజలకు పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించలేక పోతున్నామని.... మల్లీ శివారు గ్రామాల విలీనం తో ప్రజలకు అన్యాయం జరగడంతో పాటు నగరపాలక సంస్థ మీద భారం పెరుగుతుందని సభ్యులు కోరినట్లు తెలిపారు. నగరపాలక సంస్థ ప్రస్తుతం ఆర్థికంగా భారంను మోసే పరిస్థితి లో లేదని... రాష్ట్ర ప్రభుత్వం పాజిటివ్ దృక్పథం తో ఆలోచన చేసి... చట్ట సభలో చేసిన తీర్మాణం ను విరమించుకొని... రద్దు చేయాలని పాలకవర్గం కోరినట్లు తెలిపారు. సభలో సభ్యులు తీర్మాణం చేసి రిజల్యూషన్ కాఫీని జిల్లా పాలనాధికారి ద్వారా ప్రభుత్వానికి పంపిస్తామన్నారు. కొత్తపల్లి మున్సిపాలిటీ కరీంనగర్ నగరానికి చాలా దూరంగా ఉండటం దుర్శెడ్, బొమ్మకల్ వ్యవసాయాధారిత గ్రామాలు చాలా ధూరంగా ఉన్నాయని తెలిపారు. వీటిని కలపడం ద్వారా నగరపాలక సంస్థ కు భారం పెరిగి చాలా ఇబ్బందులు వస్తాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆ ప్రాంతాలను అభివృద్ధి చేయాలను కుంటే బొమ్మకల్, గోపాల్ పూర్, దుర్శెడ్ ను ఒక మున్సిపాలిటీ చేయాలని, చింతకుంట మల్కాపూర్ గ్రామాలను ఒక మున్సిపాలిటీ చేయొచ్చని తెలిపారు. దీని వల్ల ఆ ప్రాంతాల ప్రజలకు వెసులు బాటు దొరుకుతూ... అభివృద్ధి చేసేందుకు సులభతరంగా ఉంటుందని తెలిపారు. ఇప్పటికే గతంలో విలీనం చెందిన 8 గ్రామాల్లో పూర్తి స్థాయిలో అభివృద్ధి కి నోచుకోలేవని తెలిపారు. స్మార్ట్ సిటీ నిధులు, సీఎం అస్యూరెన్స్ నిధులు రావడంతో కొంత వరకు అభివృద్ధి పనులు చేశామని తెలిపారు. ఇప్పుడు స్మార్ట్ సిటీ, సీఎం అస్యూరెన్స్ నిధులు కూడ అయిపోయిన పరిస్థితి ఉందని తెలిపారు. నగరపాలక సంస్థ సాధరణ నిధులతో అభివృద్ధి పనులు చేయడం చాలా బారం అన్నారు. సర్వ సభ్య సమావేశంలో 5 గంటల పాటు ప్రతి ప్రజా సమస్య పై సూదీర్ఘంగా చర్చ చేసి... సమస్యల పరిష్కారం కోసం తగిన నిర్ణయాలు తీస్కున్నామని తెలిపారు. పారిశుధ్యంతో పాటు లైటింగ్, పెండింగ్ అభివృద్ధి కార్యక్రమాల పై సభలో చర్చించామని తెలిపారు. పాలకవర్గ సభ్యులు సభ దృష్టికి తెచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించి ప్రజలకు కావల్సిన మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ పరిదిలో పారిశు ధ్యం మెరుగు పరిచేందుకు ప్రత్యేక చర్యలు తీస్కుంటున్నామని స్పష్టం చేశారు. నగరంలో చేపట్టిన సీఎం అస్యూరెన్స్ అభివృద్ధి పనులను కూడ ఈ వారంలో ప్రారంభం చేసి పనులు వేగవంతంగా పూర్తి చేస్తామని తెలిపారు. అమృత్ 2 లో విలీన గ్రామాల్లో 144 కోట్లతో చేపట్టిన మంచి నీటి సరఫరా పైపు లైన్ పనులు కూడ కొనసాగుతున్నాయని తెలిపారు. వాటి పనులు పూర్తి చేసి ప్రజలకు త్వరలోనే ప్రతి రోజు మంచి నీరు సరఫరా చేస్తామన్నారు. సీజన్ ప్రారంభం అయింది కాబట్టి దోమల నివారణ చర్యలో భాగంగా డివిజన్ వారిగా ఫాగింగ్ చేసేందుకు సరైన టైం లైన్ నిర్ణయించి ఫాగింగ్ పనులు చేపట్టాలని పారిశుధ్య అధికారి అసిస్టెంట్ కమీషనర్ కు ఆదేశించినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో మరో రెండు సర్వ సభ్య సమావేశాలు ఉంటాయని ఆ సమావేశాల్లో కూడా మిగిలిన సమస్యలు ఏమైనా ఉంటే వాటిపై కూడ చర్చించి మమ్ము గెలిపించిన ప్రజలకు సేవలందిస్తామని తెలిపారు. సభలో ప్రజా సమస్యలు, అభివృద్ధి పనుల పే చర్చించిన పాలకవర్గ సభ్యులందరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో పాలకవర్గ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.





# రైతుల పెండింగ్ ఆధార్ కేవైసీ లను పూర్తి చేయండి.

## - సీజన్లో క్రాఫ్ బుకింగ్ నమోదు చేయాలి.

## - ఆయిల్ పాం సాగు కోసం రైతులను ప్రోత్సహించండి

## - జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జిల్లాలో పెండింగ్లో ఉన్న ఈ కేవైసీ కానీ 2600 మంది రైతులకు ఆధార్ కార్డు కేవైసీ లింక్ పూర్తి చేయాలి అని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లా అగ్రికల్చర్ హార్టికల్చర్ అధికారులతో కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ జిల్లా అగ్రికల్చర్ ఏవోలు ,డి సి ఓ లు , హార్టికల్చర్, అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో క్లస్టర్ వారిగా ఆయిల్ ఫామ్ సాగు వివరాలను అడిగి తెలుసుకున్నారు. వానకాలం సీజన్ క్రాప్ బుకింగ్ మండలాల వారిగా నమోదు వివరాలను తెలుసుకొని పూర్తిస్థాయిలో జిల్లాలో క్రాప్ బుకింగ్ నమోదు చేయాలని తెలిపారు. జిల్లాలో పెండింగ్లో ఉన్న ఈ కేవైసీ కానీ 2600 మంది రైతులకు కచ్చితంగా వారి వివరాలను నమోదు చేయాలని అన్నారు. అలాగే రైతుల యొక్క ఆధార్ కార్డు లింక్ కూడా పూర్తి చేయాలి అని అన్నారు. జిల్లాలో ప్రభుత్వం నిర్దేశించిన టార్గెట్ ప్రకారం ఆయిల్ ఫామ్ సాగును క్లస్టర్ల వారిగా రైతులను మోటివేట్ చేస్తూ రైతులతో ఆయిల్ ఫామ్ సాగు విధానంపై అవగాహన కల్పిస్తూ క్లస్టర్ల వారిగా ఆయిల్ ఫామ్ సాగుని పెంపొందించాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో, అగ్రికల్చర్ ఏవోలు, డి సి ఓ లు, హార్టికల్చర్, అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




# ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా బాధితులను ఆదుకుంటున్నాం

## - సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా బాధితులను ఆదుకుంటున్నామని అనారోగ్యకారణాల వల్ల ఆసుపత్రులలో చికిత్స పొంది ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నవారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఎంతో ఊరట లభిస్తుందని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.సుడా కార్యాలయంలో లబ్దిదారులకు నరేందర్ రెడ్డి చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా వంతు కర్తవ్యంగా అర్హులైన వారికి లబ్ది చేకూరే విధంగా కృషి చేస్తున్నామని ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరిని ఏదో విధంగా ఆదుకుంటున్నామని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.చెక్కులు అందుకున్న వారిలో ఎం.మల్లమ్మ,కోయెడ దేవయ్య,కె.పోచయ్య,జాగిరి తిరుపతి,బక్క శాంతమ్మ తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో గుండాటి శ్రీనివాస్ రెడ్డి,కొట్టె ప్రభాకర్,అస్తపురం తిరుమల,మామిడి సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రాజన్న సేవలో డైరెక్టర్ వంశీ పైడిపల్లి

**సూర్య వేములవాడ:**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని శనివారం సినీ డైరెక్టర్ వంశీ పైడిపల్లి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ముందుగాస్వామివారికి కోడె మొక్కు చెల్లించుకొని, దర్శనం అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నాగిరెడ్డి మండపంలో ఆలయ అర్చకులు వారికి వేదోక్త ఆశీర్వదించారు.ఆలయ ప్రధాన అర్చకులు నమిలకొండ ఉమేష్ శర్మ శేషవస్త్రం కప్పి లడ్డు ప్రసాదం అందజేశారు.



# మోత్కు రావు పేటలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు

**సూర్య మేడిపల్లి**



ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఉమ్మడి మేడిపల్లి మండల ప్రెసిడెంట్‌లు సింగిరెడ్డి నరేష్ రెడ్డి,ఏనుగు రమేష్ రెడ్డిల ఆద్వర్యంలో మొత్కు రావు పేట,చందుర్తి రోడ్డు స్టేజ్1లో అనుమతులు వచ్చిన సందర్భంగా శనివారం రోజు మోత్కూ రావు పేటలో టపాసులు పేల్చి,స్వీట్లు పంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ,బి సి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ పాలనలో అప్పటి ఎమ్మెల్యే రమేష్ బాబు మోత్కు రావు పేట చందుర్తి రోడ్డు ను కనీసం పట్టించుకోలేదని విమర్శించారు.జీవన్ రెడ్డి,పొన్నం ప్రభాకర్, ఆది శ్రీనివాస్‌లు కచ్చితంగా రోడ్డు కావాలని ఎన్నో ఉద్యమాలు చేశారని అన్నారు.వేములవాడ రాజన్నను దర్శించుకోవడానికి బీమారం,మేడిపల్లి దూర ప్రాంతాలైన అధిలాబాద్ ఉమ్మడి జిల్లాల నుండి వచ్చే భక్తులకు చాల ఇబ్బంది ఉండేది.ఆనాడు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలో భాగంగా ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మోత్కు రావు పేట చందుర్తి రోడ్డు,సూరమ్మ ప్రాజెక్టు పనులకు శ్రీకారం చుట్టారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నీరటి మల్లేశం,మండల వైస్ ప్రెసిడెంట్ పుప్పాల కొమురయ్య,మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్ కుమార్,వైస్ చైర్మన్ మిట్టపెల్లీ రాజారెడ్డి,మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ ఎం డీ సయ్యద్, ఎస్ సీ సెల్ ప్రెసిడెంట్ దాసరి గణేష్,మ్యదరీ లాయర్, మండల అధికార ప్రతినిధి చెపురి నాగరాజు, ఏనుగంటి హరీష్,సోషల్ మీడియా భురం అరుణ్, యువజన కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ ఉమ్మడి రవి,నాయకులు నరసింగా రావు, తేలు నరేష్,కొంద్ర గంగాధర్,ఉరుమాడ్ల నర్సయ్య,గడ్డం జలంధర్ రెడ్డి,గడ్డం శ్రీనివాస్ రెడ్డి,దాసరి శంకర్,ఉరుమడ్ల నర్సయ్య, లచ్చ నాయక్,పుల్లూరి దేవయ్య,బొమ్మేనా ప్రశాంత్,సుమలత,మొగుళ్ళ మధు,బలగం రాజేష్,హైమద్,లింగమూర్తి కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

## మినీ గురుకులంను ఆకస్మికంగా తనిఖీ చేసిన తహసిల్దార్

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలంలోని వడ్డె లింగాపూర్ మినీ గురుకుల ఆశ్రమ పాఠశాలను రాయికల్ తహసిల్దార్ ఎంఏ ఖయ్యూం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు అందిస్తున్న ఆహార పదార్థాలను పరిశీలించారు. విద్యార్థులకు విద్యా బోధన ఏవిధంగా నేర్పుతున్నారో విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనంతో పాటు,అన్ని రకాల పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యేలా విద్యార్థులను తీర్చి దిద్దేందుకు కృషి చేయాలని ఉపాధ్యాయులకు ఆయన సూచించారు. అనంతరం విద్యార్థినిలతో కలిసి సహపంక్తి భోజనంలో తహసిల్దార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మినీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## దళిత సంఘాల సభ్యుల నాయకుల ఆధ్వర్యంలో ధర్నా, రాస్తా రోకో

**సూర్య-కోరుట్ల**



కోరుట్ల పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో దళిత సంఘాల సభ్యుల నాయకుల ఆధ్వర్యంలో ధర్నా రాసా రోకో చేపట్టారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌పై కేంద్ర మంత్రి అమీషా అనుచిత వాక్యాలను చేయడం సిగ్గుచేటని ఇలాంటి మాటలు మళ్ళీ పునరావృత్తం కావద్దని తాను మాట్లాడిన మాటలు వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఆందోళన మరింత ఉద్ధృతంగా చేస్తామని వారు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కోడిపల్లి సురేష్,పసుల కృష్ణ ప్రసాద్, దామకొండయ్య, ఉయ్యాల నర్సయ్య, మగ్గిడి వెంకట్, పోట్ట లక్ష్మణ్, పోట్ట దేవదాస్, పొట్ట ప్రేమ్ కుమార్ మోర్తాడ్ లక్ష్మీనారాయణ, మోర్తాడ్ రాజశేఖర్, శనిగారపు రాజేష్,మ్యకల మహేష్, ఎడ్ల ప్రభాకర్, దామ రాకేష్, కొండా బృగదీశ్వర్, మైస నవీన్ పాల్గొన్నారు.

## తృటిలో తప్పిన ఘోర ప్రమాదం

**- అదుపు తప్పి బోల్తాపడ్డ గ్రానైట్ లారీ**

**సూర్య కొడిమ్యాల**





కొండగట్టు, వేములవాడ హైవే పై జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం చెప్యాల గ్రామంలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద తృటిలో ఘోర ప్రమాదం తప్పింది. సుమారు 50 టన్నుల గ్రానైట్ రాయిని తీసుకెళ్తున్న లారీ ఓవర్ స్పీడ్ తో వెళ్లడంతో అదుపు తప్పి బోల్తా పడింది. దీంతో లారీ రెండు భాగాలుగా విడిపోయి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వైపు దూసుకు వెళ్ళింది. లారీ పైన ఉన్న పెద్ద రాయి దొర్లుతూ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వైపు వచ్చే కరెంటు పోల్, ట్రాన్స్ఫార్మర్లను ఢీ కొని ఆగిపోయింది. ఈ ప్రమాదంలో రెండు కరెంటు పోల్స్ తో పాటు కరెంటు ట్రాన్స్ఫార్మర్లు నుజ్జు నుజ్జు అయ్యాయి. ట్రాన్స్ఫార్మర్లు అడ్డు లేకపోతే గ్రానైట్ రాయి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వైపు వచ్చి పెను ప్రమాదం సంభవించేదని స్థానికులు తెలిపారు.

## తెలంగాణ గెజిటెడ్ అధికారుల కేంద్ర సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా ఎంపీడీవో గంగుల సంతోష్ కుమార్

**సూర్య జగిత్యాల**




హైదరాబాద్‌లో తెలంగాణ డిజిటల్ అధికారుల సంఘ రాష్ట్ర కార్యవర్గ సమావేశం శనివారం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల కేంద్ర సంఘం రాష్ట్ర కార్యవర్గంలో రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా జగిత్యాల జిల్లాకు చెందిన ఎంపీడీవో గంగుల సంతోష్ కుమార్‌ను నియమిస్తూ టి జి ఓ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ ఉత్తర్వులు జారీ చేసారు. కాగా సంతోష్ కుమార్ నియమితులైన సందర్భంగా టి జి ఓ జగిత్యాల జిల్లా అధ్యక్షులు కందుకూరి రవి బాబు, కార్యదర్శి మామిడి రమేశ్, కరీంనగర్ అధ్యక్షులు కాళీ చరణ్, పెద్దపల్లి అధ్యక్షులు రవీందర్, సిరిసిల్ల అధ్యక్షులు దేవానంద్ లు హర్షం వ్యక్తం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలిపారు. వారితోపాటు పలువురు మండల పరిషత్ ఉద్యోగులు కూడా ఎంపీడీవో సంతోష్ కుమార్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## బిజెపి బూత్ అధ్యక్షుల నియామకం

**సూర్య-కోరుట్ల**



పట్టణంలోని 22 వార్డులో భారతీయ జనతా పార్టీ బూత్ అధ్యక్షులు నియమించడం జరిగింది. ముఖ్య అతిథిగా కోరట్ల మున్సిపల్ ఫ్లోర్లీడర్ మాడవేణి నరేష్ 22 వార్డు కౌన్సిలర్ ఇన్చార్జి డాక్టర్ యాదగిరి బాబు ఆధ్వర్యంలో బూత్ అధ్యక్షులుగా 157 బూత్ అధ్యక్షులుగా గజ్జి రంజిత్, 158 బూత్ అధ్యక్షురాలుగా మాడవేణి స్వప్న, లక్ష్మి, 159 బూత్ అధ్యక్షులుగా గోనెల రాజశేఖర్ నియమితులైనారు. ఇట్టి కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్, జిల్లా కార్యవర్గ సభ్యుడు సుధ వేణి మహేష్, పోతుగంటి శ్రీనివాస్,చెట్లపెల్లి సాగర్,పట్టణ ప్రధాన కార్యదర్శి సోరుపాక శేఖర్,మాడవేణి సురేష్,బోట్ల శివ,రాధారపు పుప్పల,రాజారెడ్డి, ముత్యాల లత,గాలి లత, గాలి విజయ, గడ్డం సంధ్య, గోనెల మానస, కొక్కుల సల్ల పాల్గొన్నారు.

## తకలపెల్లి జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో తెలంగాణ ఫుడ్ ఫెస్టివల్

**సూర్య మల్యాల**



మల్యాల మండలం తక్కలపల్లి జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో శనివారం ఘనంగా ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు ఈ సందర్భంగా పిల్లలు వివిధ రకాల పోషక విలువలు కలిగిన వంటలు చేసుకుని వచ్చి తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ప్రదర్శించడం జరిగింది ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎండి కరీం మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల కోసం ప్రత్యేకంగా బలమైన పోషకాహారం ఇవ్వాలని ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో ఉపాధ్యాయులు సంధ్యారాణి, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీదేవిపల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ వేడుకలు

**సూర్య సారంగాపూర్**



సారంగాపూర్ మండలంలోని లక్ష్మీదేవి పల్లి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతినెల మూడవ శనివారం విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థు లు వివిధ రకాల వంటకాలను తయారుచేసి రుచి చూశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి, లక్ష్మీకాంతం,శ్రీధర్,రజిత, సబిత,శారద,హేమలత, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కేంద్రమంత్రి అమిత్ షా దిష్టిబొమ్మ దహనం

**- మండల కాంగ్రెస్ నాయకులు**

**సూర్య మల్యాల**



అంబేద్కర్ రాసిన రాజ్యాంగం పంపుమీద ప్రమాణం చేసి పదవిలోకి వచ్చిన అమిత్ షా అదే రాజ్యాంగం రాసిన అంబేద్కర్ నీ అవమానించి ఇవాళ చరిత్ర హీనుడిగా నిలిచిపోయారని మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు మల్యాల మండల కేంద్రంలో బ్యాక్ చౌరస్తా వద్ద శనివారం మండల కాంగ్రెస్ నాయకులు కేంద్రమంత్రి అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళిత గిరిజన బీసీ వర్గాల ప్రజలంటే బీజేపీ నాయకులకు ఎప్పటికి చిన్న చూపే అని అమిత్ షా వాఖ్యల వళ్ళ అర్థం చేసుకోవచ్చు అంబేద్కర్‌నీ అవమానించిన అమిత్ షా వెంటనే దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దారం ఆదిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగ ఆనంద్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, ముత్యం శంకర్ గౌడ్, వెల్మ లక్ష్మారెడ్డి, శనిగారపు తిరుపతి, నెరల సతీష్ రెడ్డి, కోలకాని మారుతి, శ్రీకోటి శ్రీకాంత్, మ్యాక లక్ష్మణ్, కటకం వినయ్, దూడం రామాంజనేయులు, గుర్రం వెంకన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి పిల్లలకు ఏకరూప దుస్తులు పంపిణీ

**సూర్య సారంగపూర్**



సారంగాపూర్ మండలంలోని పెంబట్ల, కోనాపూర్ గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలో గల అంగన్వాడీ కేంద్రాలలో ప్రీస్కూల్ పిల్లలకు ఏకరూప దుస్తులను ఐసిడిఎస్ సూపర్వైజర్ లత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడి ప్రీస్కూల్ పిల్లలకు బుక్స్ పెట్టుకోవడం కోసము ర్యాకు , డ్రాయింగ్ వేసుకోవడం కోసము రౌండ్ టేబుల్, చదువుకోవడం కోసం రీడింగ్ టేబుల్ అందజేశారు. ఇకనుండి పిల్లలు అన్ని అభివృద్ధి క్షేత్రాలలో అభివృద్ధి జరిగే విధంగా టీచర్స్ ప్రీస్కూల్ విద్యను అంగన్వాడీ టీచర్స్ అందించనున్నట్లు ఐసిడిఎస్ సూపర్వైజర్ లతా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి తిరుపతి, నరేష్ ,ఉపాధ్యాయినులు వాసవి, పల్లవి, అంగన్వాడీ టీచర్స్ నరసమ్మ, మీనా, రమణబాయి, తల్లులు పిల్లలు పాల్గొన్నారు.

## లిటిల్ జీనియస్ హైస్కూల్లో ధ్యాన దినోత్సవ వేడుకలు

**సూర్య కోరుట్ల టౌన్**



ప్రపంచ ధ్యాన దినోత్సవ సందర్భంగా స్థానిక లిటిల్ జీనియస్ హైస్కూల్ లో ప్రముఖ ధ్యాన నిపుణులు బాడె సుధాకర్ పిల్లలచే ధ్యానం చేయించి ధ్యానం వలన కలిగే లాభాలను వివరించారు. ధ్యానం ఎలా చేయాలి, ఎప్పుడు చేయాలి మొదలైన విషయాలను పిల్లలకు చెప్పారు.ధ్యానం వలన మెదడు ఉత్తేజితమౌతుందని ఆరోగ్యం బాగుంటుందని కండరాల వ్యవస్థ, నాడీవ్యవస్థ ఉత్తేజమై ఆరోగ్యం బాగుం డడమే కాక మనిషి చురుకుగా తయారవుతాడని చెప్పారు.ఈ కార్యక్రమం లో పాఠశాల కరస్పాండెంట్ బండి మహాదేవ్, ప్రిన్సిపాల్ రాధాకృష్ణ పాఠ శాల డైరెక్టర్ కొత్తరాజు, ప్రైమరీ ప్రిన్సిపాల్ వినోద, ప్రీ ప్రైమరీ ప్రిన్సిపాల్ కటుకం సంధ్యారాణి పాఠశాల అడ్వైసర్ కటుకం శంకర్,పి.ఈ.టీ సంగమహేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సింగరేణి డే సెలబ్రేషన్‌కి ముస్తాబవుతున్న స్టేడియంలు

## - 23న సింగరేణి వ్యాప్తంగా ఉత్సవాలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి దినోత్సవ వేడుకలు-2024 వ వేడుకలు ఘనంగా నిర్వహించాలని యజమాన్యం సర్క్యులర్ జారీ చేసింది. సింగరేణి డే సెలబ్రేషన్స్ సెంట్రల్ ఫంక్షన్‌ని కొత్తగూడెం కార్పొరేట్ ఏరియాలోని ప్రకాశం స్టేడియంలో నిర్వహించాలని, అదే సమయంలో డిసెంబర్ 23వ తేదీన ఒక రోజు ఏరియా స్థాయి సింగరేణి దినోత్సవ వేడుకలను ఏరియాల్లో నిర్వహించాలని నిర్ణయించారు. అన్ని ఏరియాల్లో జరుపుకునే ఈవెంట్ పేరు ఏకరూపంగా ఉండేలని, అన్ని బ్యానర్‌లలో ఈవెంట్‌కు ఇంగ్లీషులో "సింగరేణి డే సెలబ్రేషన్స్ 2024", తెలుగులో కూడా పై లాగానే పేరు పెట్టాలని నిర్ణయించారు. పోస్టర్లు, స్టేజ్ సెట్టింగ్‌లు, కరస్పాండెన్స్ మొదలైనవి ఆయా ఏరియా అధికారులు చూసుకోవాలని సూచించారు. స్టేడియం/ప్లేగ్రౌండ్‌లోని అన్ని ప్రాంతాలలో ఒక రోజు సింగరేణి దినోత్సవ వేడుకలను నిర్వహించే విధానం క్రింది విధంగా ఉంటుంది. ఆయా ఏరియా విజయాలను ప్రదర్శించడానికి క్రింది స్టాల్స్ ఉంచబడతాయి. ఎస్.ఎస్.ఎస్ & సేవ కు సంబంధించిన టైలరింగ్, పేపర్ బ్యాగులు, ఫోటోగ్రఫీలు, సంక్షేమ కార్యకలాపాలు, కమ్యూనికేషన్ సెల్, స్కౌట్స్ & గైడ్స్, యోగా అవగాహన, విద్యా భావనలు (ఆర్మీ & పోలీస్ రిక్రూట్‌మెంట్‌లతో సహా ఉద్యోగ అవకాశాలు), క్రీడలు పౌర శాఖ కార్యకలాపాలు అంటే మోడల్ హౌసింగ్, కాలనీలు, పార్కులు, కమ్యూనిటీ హాల్స్, అన్వేషణ స్టాల్స్ ఏర్పాటు చెయ్యాలి. పర్యావరణం, అటవీ వైద్య & ఆరోగ్యం,భద్రత,ఎంవిటీసీ,టిటిసి, పవర్






హౌస్‌లు / వర్క్‌షాప్‌ల స్టాల్స్ ఏర్పాటు చెయ్యాలి. అవసరానికి అనుగుణంగా సేవా సభ్యులు, ఇతర స్టాల్స్ ద్వారా ఫుడ్ కోర్ట్‌లు, ఐటీ డిపార్ట్‌మెంట్, సాధారణ జీవితంలో సమాచార సాంకేతికత ఉపయోగాల గురించి అవగాహన కోసం స్టాల్‌లు ఏర్పాటు చేయాలని యాజమాన్యం సూచించింది. సింగరేణి సూపర్ బజార్ స్టాల్స్, అవసరం/ఉపయోగం ప్రకారం ఏవైనా ఇతర స్టాల్స్ తో పాటు పైన పేర్కొన్న వాటికి అదనంగా, ఈ సంవత్సరం జాతీయ బ్యాంకులు, వస్త్ర దుకాణాలు, గృహ అవసరాల దుకాణాలు మొదలైన వాణిజ్య సంస్థలకు కూడా అవకాశం ఇవ్వాలి. జాతీయ పొదుపు సంస్థలు, ప్రభుత్వం. ఆరోగ్య సంస్థలు & డ్వాక్రా ఏదైనా ఇతర ప్రత్యేక ప్రదర్శన స్టాల్స్ వేదికలో వారి స్వంత ఖర్చులతో తమ స్టాల్స్ తెరవడానికి అనుమతులు ఇవ్వాలి. స్టాల్స్‌ను 23 డిసెంబర్ రోజున ఉదయం నుండి పబ్లిక్ కోసం తెరవాలి. సింగరేణి డే సెలబ్రేషన్స్ సందర్భంగా ఎంపికలను నిర్వహించడం, తర్వాత కింది విభాగాలలో ఏరియా స్థాయిలో బహుమతులు / మెమెంటోలు అందించబడతాయి. ముగ్గురు ఉత్తమ సేవా సభ్యులకు, ఒక్కొక్కరికి రూ. 1,000/-చొప్పున, ఏరియా స్థాయిలో ఉత్తమ స్వయం ఉపాధి స్త్రీ రూ. 1,000/-, ఏరియా స్థాయిలో ఉత్తమ స్వయం ఉపాధి పురుషుడుకు రూ. 1,000/-, దీపాలంకరణ పోటీలలో విజేత - ప్రథమ స్థానం, 2వ స్థానం కు రూ. 1,000/-, రూ. 750/-లు, దీపాలంకరణ పోటీలలో 10 కన్సోలేషన్ బహుమతులు ఒక్కొక్కరికి రూ. 300/- చొప్పున, మొత్తం రూ. 3,000/-లు, ఏరియాలో ఉత్తమ పర్యావరణ గృహ నిర్వహణకు రెండు బహుమతులకు రూ. 750/-చొప్పున, ఏరియాలో ఉత్తమ పర్యావరణ గృహ నిర్వహణకు 5 కన్సోలేషన్ బహుమతులు ఏ రూ. 300/- ల చొప్పున, అదనపు సాధారణ పనితీరుపై ఉద్యోగులకు ప్రత్యేక అవార్డులు (ఇద్దరు ఎన్.సి.ఏ.డబ్ల్యు ఉద్యోగులకు, ఇద్దరు కార్యనిర్వాహక కేడర్) రూ. 1,000/- చొప్పున బహుమతులు ఇవ్వాలి. మన సాంప్రదాయం ,సంస్కృతిని ప్రోత్సహించడానికి మన ఉద్యోగులు / స్థానిక కళాకారుల భాగస్వామ్యంతో సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలి. పండుగ వాతావరణాన్ని సృష్టించడానికి, సింగరేనియన్లందరూ తమ ఇళ్లను మామిడి పూలతో, పువ్వులతో, అరటిపండులతో అలంకరించడం ద్వారా తమను తాము భాగస్వాములు చేసుకునేలా ప్రోత్సహించాలి.

**- వేడుకలకు బడ్జెట్ కేటాయింపు**

సింగరేణి దినోత్సవ వేడుకలు - 2024 నిర్వహణ కోసం ఏరియా వారీగా బడ్జెట్ కేటాయింపులు ఈ విధంగా ఉన్నాయి.
కొత్తగూడెం డివిజన్‌కు రూ. 3,15,000/-లు,
ఏల్లందుకు రూ. 2,10,000/-,
మణుగూరుకు రూ. 3,15,000/-లు,
భూపాలపల్లికి రూ. 3,15,000/-లు,
ఆర్జీ-1కు రూ. 3,15,000/-లు,
ఆర్జీ-2 కు రూ. 2,62,500/-లు,
ఆర్జీ-3 & అడ్రియాలకు రూ. 2,62,500/-లు,
బెల్లంపల్లికి రూ. 2,10,000/-లు,
మందమర్రికి రూ. 3,15,000/-లు,
శ్రీరాంపూర్ కు రూ. 3,15,000/-లు,
హైదరాబాద్‌కు రూ. 52,500/-లు,
జైపూర్ ఎస్టీపిపి పవర్ ప్లాంట్‌కు రూ. 63,000 ల నిధులు కేటాయించారు. కావున సింగరేణి దినోత్సవ వేడుకలు - 2024ను సముచితంగా నిర్వహించి, కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేలా చూడాలని సీ&ఎండీ నునవత్ బలరాం, డైరెక్టర్లు జీ.వెంకటేశ్వర్ రెడ్డి, డి.సత్యనారాయణ రావులు కోరారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ మరియు రేకుర్తి కంటి ఆసుపత్రి కరీంనగర్ వారి సంయుక్త ఆధ్వర్యంలో రామగిరి మండలం బేగంపేట గ్రామ పంచాయతీ భవనం వద్ద ఈ నెల 24వ తేదీన ఉదయం 10:00 నుండి 01:00 వరకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించబడునని లయన్స్ క్లబ్ అధ్యక్షులు మోలుమురు శ్రీనివాస్ తెలిపారు. పరీక్షల అనంతరం ఆపరేషన్ అవసరం ఉన్న వారిని రేకుర్తి కంటి ఆసుపత్రికి తీసుకువెళ్లి ఉచితంగా ప్రయాణ సౌకర్యం మరియు భోజనం, వసతి కల్పించి కంటి ఆపరేషన్ చేయించి కళ్ళ అద్దాలు ఇవ్వబడునని తెలిపారు. శిబిరం కు వచ్చేటప్పుడు మీ యొక్క ఆధార్ కార్డు, రేషన్ కార్డు జిరాక్స్ కాపీలను తీసుకొని వచ్చి ఇట్టి అవకాశాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ప్రచార కరపత్రాన్ని విడుదల చేశారు. మరిన్ని వివరాలకు ప్రోగ్రాం ఇంఛార్జి లయన్ గుండ శ్రీనివాస్ 9000135869 ను సంప్రదించగలరని తెలిపారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ గంట వెంకటరమణ రెడ్డి, డైరెక్టర్ మేకల మారుతి యాదవ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పేరపల్లి లో కుటుంబ దత్తత కార్యక్రమం

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలం పేరపల్లి గ్రామంలో సింగరేణి మెడికల్ సైన్స్ కాలేజీ విద్యార్థులు కుటుంబ దత్తత కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. రామగుండం ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ హిమబిందు ఆదేశా నుసారం 150 మంది వైద్య విద్యార్థులు ప్రతి వైద్య విద్యార్థి ఐదు కుటుంబాలను దత్తత తీసుకొని మూడు సంవత్సరాల పాటు వారికి వైద్య సేవలు అందిస్తూ వైద్య సలహాలు సూచనలు ఇవ్వడం జరుగుతుందని అధికారులు తెలిపారు. గ్రామంలోని ప్రజల ఆరోగ్యాలు ఆరోగ్య సమస్యలు పరిసరాల పరిశుభ్రత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఓ డి డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ కావ్య రాసన్, ప్రేమలత నాగరాజు, ఏఎన్ఎం బాల భారతి పాల్గొన్నారు.

## సింగరేణి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-2 డివిజన్ పరిధిలోని వకీల్‌పల్లి గనికి సంబంధించి జరిగిన ప్రజా అభిప్రాయ సేకరణలో వచ్చిన అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోని రేమేడియేషన్ మేషర్స్ క్రింద వైద్య శిభిరాలను ఏర్పాటు చేయడంలో భాగంగా శనివారం న్యూమారేడుపాక గ్రామములో ఆర్జీ-2 ఏరియా సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎస్ఓటు జిఎం ఏం.రాముడు ముఖ్య అతిధిగా హాజరై వైద్య శిభిరాన్ని ప్రారంభించారు. సింగరేణి సంస్థ ఉత్పత్తి ఉత్పాదకత కాకుండా పరిసర ప్రభావిత గ్రామాల మౌలిక వసతులు సమకూర్చడంలో సింగరేణి సంస్థ ఎప్పుడు ముందుంటుందని ఎస్ఓటు జిఎం ఏం.రాముడు అన్నారు. గ్రామ ప్రజలు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ తాళ్ల అమృతమ్మ, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ శ్యామ్ సన్, డిజిఎం పర్సనల్ & అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, సెక్టార్-3 డిస్పెన్సరీ సూపరింటెండెంట్ డా.మహిపాల్, పర్యావరణ అధికారి వేణు, డా.సాహితీ, తాళ్ల రాజయ్య, ప్యారా మెడికల్ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్ రాక

**సూర్య, హుజురాబాద్**

ఈనెల 22వ తేదీ ఆదివారం రోజున హుజురాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూరు వెంకట్ రానున్నారని జయన్న ఫౌండేషన్ వ్యవస్థాపకులు గుడిపాటి జయపాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యురాలు గుడిపాటి సరిత లు తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని బంధువుల గ్రామంలో జరిగే ఉచిత నేత్ర వైద్య శిబిరంలో ఆయన పాల్గొంటారని, ఇతర కార్యక్రమాల్లో సైతం పాల్గొంటారని వారు తెలిపారు.

## ఘనంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలు

**సూర్య ఓదెల**

మండలంలోని పోత్కపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం రోజు పాఠశాలలో వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు గణిత మోడల్స్ ప్రదర్శన, గణిత రంగోలి, క్విజ్, నృత్యాలు తదితర కార్యక్రమాలను నిర్వహించారు. రంగోలి లో భాగంగా గణిత పితామహుడు శ్రీనివాస రామానుజన్ చిత్రాన్ని రంగవల్లులతో అలంకరించారు. పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ మీటింగ్‌తో పాటు ఆహార వారోత్సవాల్లో భాగంగా వచ్చిన విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులను అభినందించారు తల్లిదండ్రులు తీసుకొచ్చిన రుచికరమైన వంటలు విద్యార్థులకు వడ్డించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన మండల విద్యాధికారి రమేష్ విద్యార్థు తయారుచేసిన గణిత మోడల్స్, రంగవల్లులను చూసి వారిని అభినందించారు. ఆయన మాట్లాడుతూ గణిత, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులే దేశ సంపదకు నిర్మాతలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు వై శ్రీనివాస్ గణిత ఉపాధ్యాయులు జైపాల్ రెడ్డి, రామకృష్ణ, ఉపాధ్యాయులు భద్రయ్య, శ్రీనివాస్, రఘుపతి, అమృత కిషోర్, రవి, రవీందర్, పద్మావతి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ గణిత మేధావి రామానుజన్

**- జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్**

**సూర్య జగిత్యాల**




ప్రపంచ గణిత మేధావుల్లో శ్రీనివాస రామానుజన్ ఒకరని మానవ మనుగడకు ఆయన చేసిన సేవలు అమోఘమని జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. జగిత్యాల పట్టణంలోని గౌతమ ఉన్నత పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవం, రామానుజన్ జయంతిని పురస్కరంచుకుని విద్యార్థులు తయారు చేసిన గణితశాస్త్ర నమూనాలు ఆకట్టుకున్నాయి. ఉత్తమంగా తయారు చేసిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి శ్రీనివాస రామానుజన్‌ను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. విద్యార్థులు చిన్నప్పటి నుంచే గణిత శాస్త్రంపై ఆసక్తి పెంచుకోవాలని, ప్రపంచం గర్వించదగ్గ మహామేధావి శ్రీనివాస రామానుజన్ అని, మానవ మనుగడ గణిత శాస్త్రంపై ఆధారపడి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ రేణుక-మొగిలి, కరస్పాండెంట్ కైలాసం, ఉపాధ్యాయులు, పిల్లలు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలు

**సూర్య ధర్మపురి**




జగిత్యాల జిల్లా ధర్మపురి మండలంలోని రాజారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. భారత జాతీయ గణిత శాస్త్ర పితా మహుడు శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు గణిత శాస్త్రానికి సంబంధించిన క్విజ్ పోటీ లను నిర్వహించి విజేతలకు బహుమతుల అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాధు శ్రీకాంత్, ఉపాధ్యాయ సిబ్బంది బండారి సతీష్ కుమార్, చుంచుకాల శ్వేతరాణి, చల్ల కృష్ణ లతో పాటు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

**- ఆదర్శ పాఠశాలలో క్విజ్ పోటీలు**

ధర్మపురి మండలంలోని మగ్గిడి ఆదర్శ పాఠశాలలో గణిత దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పద్మ, వైస్ ప్రిన్సిపాల్ మహేష్, అధ్యాప బృందం పాల్గొన్నారు.

## సరస్వతీ విద్యాలయంలో జాతీయ గణిత దినోత్సవం

**సూర్య మేడిపల్లి**



మండలంలోని కొండాపూర్ గ్రామం సరస్వతీ విద్యాలయంలో శనివారం రోజు జాతీయ గణిత దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు గణిత శాస్త్రంకు సంభందించిన చార్ట్‌లను ప్రదర్శించారు.అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ ఏడులాపురం దయాకర్ విద్యార్థులతో మాట్లాడుతూ శ్రీనివాస్ రామానుజం గణిత శాస్త్రంలో చేసిన కృషిని అభివర్ణించారు. 1887 సంవత్సరం డిసెంబర్ 22న శ్రీనివాస్ రామానుజం తమిళనాడు రాష్ట్రం లోని ఇరోడ్ గ్రామంలో జన్మించాడు.ప్రతీ సంవత్సరం శ్రీనివాస్ రామానుజం పుట్టిన రోజును జాతీయ గణిత దినోత్సవంగా జరుపుకుంటాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎదులపురం పద్మశ్రీ, రింకీ నాయక్, మంద సునీత, తోపారపు రోజ, తోపారపు మమత, వేల్పుల లావణ్య, కుంట రమ్య,పాకల్ల సోని,మేడిపల్లి దివ్య విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విధానాల వల్లనే పవర్లూమ్ కార్మికుల ఆత్మహత్యలు

**- సిరిసిల్ల ఉరిసిల్లగా మారుతున్నా చోద్యం చూస్తున్న ప్రభుత్వం**
**- ఆత్మహత్యలు నివారించకుంటే చలో సీఎం కు పిలుపునిస్తాం**
**- పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మూశం రమేష్**

సూర్య రాజన్న సిరిసిల్ల



ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య పూరిత విధానాల వల్లనే సిరిసిల్ల పట్టణంలో వరుస పవర్లూమ్ కార్మికుల ఆత్మహత్యలు చోటు చేసుకుంటున్నాయని పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మూశం రమేష్ ఆరోపించారు. శనివారం పవర్లూమ్,వార్పిన్,వైపని అనుబంధ సంఘాల సిఐటియు ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్లకార్డులతో కార్మికులు నిరసన తెలిపారు.పవర్లూమ్ కార్మికుల వరుస ఆత్మహత్యలకు పాల్పడుతున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ముశం రమేష్ మాట్లాడుతూ పవర్లూమ్ కార్మికులకు ఉపాధి లేక, ఆర్థిక ఇబ్బందులతో వరుసగా ఆత్మహత్యలకు పాల్పడుతూ సిరిసిల్ల ఉరిసిల్లగా మారుతున్నప్పటికి ప్రభుత్వం సంబంధం లేనట్టు నిమ్మకు నీరు ఎత్తనట్టు వ్యవహరిస్తుందని విమర్శించారు. సంవత్సరం కాలం నుండి కార్మికులకు పని లేకుండా చేస్తే ఏలా బతుకుతారన్న కనీస ఆలోచన కూడా ప్రభుత్వం చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.యార్న్ డిపో ద్వారా ఎవరికి మేలు జరిగిందో ప్రభుత్వం ఒకసారి ఆలోచించాలన్నారు.ఉపాధి లేక చనిపోయేది కార్మికులు అయితే ప్రభుత్వ నిర్ణయాలు పవర్లూమ్ యజమానులకు ఉపయోగపడే విధంగా ఉంటున్నాయన్నారు.ఈ విధానాన్ని మార్చుకొని కార్మికులకు ఉపయోగపడే విధంగా ప్రభుత్వం పని చేయాలని వెంటనే వర్కర్ టు ఓనర్ పథకాన్ని పూర్తిచేసి కార్మికులకు ప్రభుత్వ ఆర్డర్లు అందించి వస్త్రాలను కార్మికులతో ఉత్పత్తి చేయించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం ఉత్పత్తి చేయించే వస్త్రానికి కార్మికునికి రోజుకు వెయ్యి రూపాయల వేతనం వచ్చే విధంగా కూలి నిర్ణయించాలని,2023 సంవత్సరపు యారన్ సబ్సిడీ వెంటనే కార్మికులకు అందించాలని ఆయన కోరారు.రాబోయే ప్రభుత్వ వస్త్రాల ఆర్డర్లకు పవర్లూం, అనుబంధ రంగాల కార్మికులకు 10 శాతం సబ్సిడీ వర్తింప చేయాలన్నారు. 365 రోజులు కార్మికులకు పని కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని, మూతపడ్డ పరిశ్రమలను తెరిపించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సమస్యలు వెంటనే పరిష్కారం చేయకుంటే పెద్ద ఎత్తున చలో హైదరాబాద్ సీఎం కార్యాలయం చేపడతామని మూశం రమేష్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కోడం రమణ, సిఐటియు జిల్లా నాయకులు అన్నదాస్ గణేష్, వార్పిన్ యూనియన్ అధ్యక్షులు సిరిమల సత్యం,వై పని యూనియన్ అధ్యక్షులు కుమ్మరి కుంట కిషన్,డివైఎఫ్ఐ జిల్లా నాయకులు రమేష్ చంద్ర, ఒగ్గు గణేష్, మచ్చ వేణు, బూట్ల వెంకటేశం, బే జిగం సురేష్, స్వర్గం శేఖర్, ఏక్కల్ దేవి,జగదీష్ సబ్బాని చంద్రకాంత్ బింగి సతీష్,బల్ల రామచంద్రం,ఏనుగుల రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రామ స్వర్ణ పాదుకల పల్లకి పాదయాత్ర

సూర్య-కోరుట్ల



రామ స్వర్ణ పాదుకల పల్లకి పాదయాత్ర ఈనెల 17వన భాగ్యనగరంలో ప్రారంభమైంది. ఈనెల 30వ వరకు అయోధ్య చేరుకుంటుంది ఇట్టి కార్యక్రమాన్ని లోక కళ్యాణార్థం చేపడుతున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా శనివారం కోరుట్ల పట్టణ ఆదర్శనగర్‌లో గల శ్రీఅష్టలక్ష్మి సహిత లక్ష్మీనారాయణ స్వామి దేవాలయానికి విచ్చేసిన సందర్భంగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఇట్టి పాదయాత్రలో పాల్గొని స్వామి వారి పాదుకలను మోస్తూ రామనామ జపం చేస్తూ పాదుకల పల్లకి యాత్రను ముందుకు కొనసాగించారు. ఇట్టి పాదయాత్రకు విచ్చేసిన భక్తులకు జువ్వాడి నర్సింగరావు బిక్ష అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ రామరాజ్య స్థాపన కోసం చేపట్టిన రామ స్వర్ణపాదుకల పల్లకి యాత్రలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. రాముడు ఒక్కరికే దేవుడు కాదని భారత దేశంలోని ప్రతి ఒక్కరికి ఆయన దేవుడని ఆయనను స్మరిస్తూ రామరాజ్య స్థాపన కోసం చేస్తున్న ఈ పాదయాత్ర దిగ్విజయంగా కొనసాగి ఏ లాంటి ఆటంకాలు జరగకుండా ముందుకు సాగాలని ఆ శ్రీరాముని వేడుకున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెట్టి లింగం,మెట్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంజిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆకుల లింగారెడ్డి,కర్ణాకర్ రావు,నేరెళ్ల దేవేందర్,ముత్యాల గంగాధర్, కస్తూరి రమేష్, కట్కమ్ దివాకర్,నేతి శ్రీనివాస్,తునికి సాయి, లింగారెడ్డి,జంగ స్వామీ, యూట్యూబ్ రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్సీఈఆర్టీ తెలంగాణ విద్యాప్రవేశ్ బి2 మూల్యాంకనం పూర్తి

సూర్య, రాయికల్



విద్యాప్రవేశ్‌బి 2 మూల్యాంకనంలో భాగంగా గత రెండు రోజుల నుండి నిర్వహిస్తున్న సర్వే శనివారం పూర్తి అయిందని డీ.ఈ.వో కే. రాము తెలిపారు. రాయికల్ మండలం లోని భూపతిపూర్ ప్రాథమిక పాఠశాలలో ఒకటవ తరగతి బోధిస్తున్న ఇద్దరు ఉపాధ్యాయులను ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్లు జి. సత్యనారాయణ,కే .వినోద్ కుమార్ పలు అంశాలలో ఇంటర్వ్యూ చేసి ఒకటవ తరగతిలో రాండముగా సెలెక్ట్ చేసిన 8 మంది విద్యార్థులకు వివిధ అంశాలపై మూల్యాంకనం చేయడం జరిగినది.ఇట్టి కార్యక్రమము ఒకటవ తరగతి విద్యార్థులకు వారి అంతర్గత శక్తులను వెలికి తీయడానికి ఎంతో ఉపయోగపడుతుందని, గుణాత్మక విద్యను అందించడానికి తోడ్పడుతుందని జిల్లా విద్యాధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయికల్ మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు,సెక్టోరియల్ అధికారి కే.రాజేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.వేణుగోపాల్, ఉపాధ్యాయులు గుర్రం మారుతి, జె.నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## గుప్త నిధులంటూ బురిడీ

**- మహిళ వద్ద 45 లక్షలు టోక్రా**
**- ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన**

సూర్య మల్యాల

గుప్త నిధులు అంటూ బురిడీ కొట్టించి ఒక మహిళ వద్ద 45 లక్షల రూపాయలు టోక్రా వేసిన ఘటన మల్యాల మండలంలో చోటుచేసుకుంది. కొండగట్టు పరిసర ప్రాంతాలలో పూర్వకాలం నాటి గుప్త నిధులు దాగి ఉన్నాయని వాటిని వెలికి తీస్తానంటూ మహిళను ఒక వ్యక్తి బురిడీ కొట్టించాడు. ఆ నిధి లభిస్తే కోటీశ్వరులు కావచ్చు అన్న ఆశతో ఆ వ్యక్తి చెప్పినట్లుగా వింటూ డబ్బులు ఇచ్చుకుంటూ వెళ్ళింది.దొంగల మర్రి సమీపంలో తవ్వకాలు జరపగా వారికి ఒక పాత్రలో బంగారు నాణాలు కనిపించాయని తెలిపింది. దానిని తీయడానికి కొన్ని శక్తులు అడ్డుకుంటున్నాయని నమ్మించి పలు దఫాలుగా 45 లక్షల రూపాయల వరకు బురిడీ కొట్టించాడని ఆవేదన వ్యక్తం చేసింది. గుప్త నిధులు లభిస్తాయి అన్న ఆశతో ఇరుగుపొరుగు వారి దగ్గర ఈ విషయాన్ని చెప్పినిధిని వెలికి తీసిన తరువాత పంచుకుందామని వారి వద్ద నుండి డబ్బులు తీసుకొని ఆ వ్యక్తికి ముట్టచెప్పినట్లు కన్నీళ్ళ పర్యంతం అయ్యింది. ఆ వ్యక్తి డబ్బులు తీసుకొని స్పందించకపోవడంతో మోసపోయానని గమనించిన మహిళ స్థానిక పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించింది. ఇట్టి విషయంపై మల్యాల ఎస్ఐ నరేష్ ను వివరణ కోరగా గత 15 రోజుల క్రితం కొండగట్టు గ్రామం నుండి ఒక మహిళ ఫిర్యాదు చేసినట్లు నిందితుడిని సూర్యాపేట జిల్లా లింగ నాయక్‌గా గుర్తించి తనను పట్టుకునేందుకు పోలీస్ సిబ్బంది రెండుసార్లు వెళ్లిన నిందితుడు పరార్‌లో ఉన్నట్లు తెలిపారు.

## విశ్వశాంతిలో ముందస్తు గణిత దినోత్సవ వేడుకలు

సూర్య, రాయికల్



రాయికల్ పట్టణంలోని విశ్వ శాంతి పాఠశాలలో ముందస్తు జాతీయ గణిత దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. పిల్లలందరూ వివిధ ఆకృతులతో గణిత నమూనాలను తయారుచేసి, వాటి పనిచేయు విధానం గురించి వివరించడం జరిగింది.పాఠశాల ప్రిన్సిపల్ మచ్చ గంగాధర్ మాట్లాడుతూ 2012 ఫిబ్రవరి 26న మద్రాస్ విశ్వవిద్యాలయంలో జరిగిన రామానుజన్ 125వ జయంతి ప్రారంభ వేడుకల్లో అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ రామానుజన్ పుట్టిన రోజును జాతీయ గణిత దినోత్సవంగా ప్రకటించారనీ,సంఖ్యాశాస్త్రంలో రామానుజన్ చేసిన విశేష కృషికి గుర్తింపుగా భారత ప్రభుత్వం 1962వ సంవత్సరంలో రామానుజన్ 75వ జన్మదినం నాడు స్మారక తపాలా బిళ్ళను విడుదల చేయడమేకాకుండా,125వ జయంతి సందర్భంగా 2012ను జాతీయ గణితశాస్త్ర సంవత్సరంగా ప్రకటించింది అన్నారు.గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ పుట్టినరోజు సందర్భంగా ఈ జాతీయ గణిత దినోత్సవం జరుపుకుంటా మన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు మచ్చ లలిత, విద్యాన్వేష్, ఉపాధ్యాయులు మహేష్, రంజిత్, షారు, సంజన, శృతి, రజిత, ఇందుజా, స్రవంతి, మనీషా, మమత, మాధవి, శ్రీజ, సహస్ర తదితరులు పాల్గొన్నారు.

## వోవెల్స్‌లో జాతీయ గణిత దినోత్సవ వేడుకలు

సూర్య కరీంనగర్ ప్రతినిధి

స్థానిక విద్యానగర్‌లోని వోవెల్స్ స్కూల్‌లో శ్రీనివాస రామానుజన్ పుట్టిన రోజు సందర్భంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలో పాఠశాల చిన్నారులు గణిత సంబంధిత నమూనాలు, వర్కింగ్ మోడల్స్ ప్రదర్శించారు. విద్యార్థులు తమ ప్రసంగాలు, ఆట పాటలతో శ్రీనివాస రామానుజన్ గణిత శాస్త్ర రంగంలో చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ జె. తిరుపతి రెడ్డి, ప్రిన్సిపల్ మమత మరియు ఉపాధ్యాయినిలు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ సమస్యను తీర్చిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

సూర్య గంగాధర



నాలుగు మండలాలకు ప్రధాన కూడలిగా ఉన్న గంగాధర మండలం మధురానగర్ చౌరస్తాలో ట్రాఫిక్ అస్తవ్యస్తంగా మారి చౌరస్తాకు వచ్చినవాళ్లు ఇబ్బంది పడ్డారు. పత్రిక కథనాలకు స్పందించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మధురానగర్ చౌరస్తాలో ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలని సిపి అభిషేక్ మహంతితో ఫోనులో మాట్లాడారు. చౌరస్తాలో ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేకంగా పోలీస్ కానిస్టేబుల్ను ఏర్పాటు చేస్తామని సీపీ ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు.ఇందులో భాగంగా గత నాలుగు రోజులుగా గంగాధర చౌరస్తాలో ట్రాఫిక్ పోలీస్ కానిస్టేబుల్‌ని ఏర్పాటు చేసి నియంత్రిస్తున్నారు. అంతేకాకుండా పోలీసు సిబ్బంది, పంచాయతీ సిబ్బంది కలిసి చౌరస్తాలో రోడ్డు పక్కన ఆక్రమనలను తొలగించారు. చౌరస్తాలో ట్రాఫిక్ సమస్యను తీర్చిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

సూర్య, వీణవంక



వీణవంక మండల కేంద్రంలో శనివారం అసెంబ్లీ టైగర్, ప్రజా గొంతుక హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి 40వ జన్మదిన వేడుకలు మండల బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. అనంతరం సింగిల్ విండో చైర్మన్ మావురపు విజయ భాస్కర్ రెడ్డి, ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, మాజీ జెడ్పీటీసీ వనమాల సాధవ రెడ్డి, వైస్ ఎంపిపి రాయిశెట్టి లత శ్రీనివాస్, మాజీ సర్పంచ్ నీల కుమార్ లు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని, ఆ సర్కారులో మంత్రి కాబోతున్నాడని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు భాను చందర్, తాళ్లపల్లి మహేష్, ఐలు కొమురయ్య, విండో డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సంజీవ రెడ్డి, తిరుపతి గౌడ్, యాసిన్, వొరెం మధు, శ్రీకాంత్, ప్రశాంత్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలో అవగాహన కార్యక్రమం

సూర్య తిమ్మాపూర్



మహాత్మానగర్ 2వ అంగన్వాడీ కేంద్రంలో VHS ND, లోపాపోషణ పిల్లలకు మెడికల్ అసెస్మెంట్ నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా పిల్లలు తీసుకోవాల్సిన ఆహారం గురించి, ఎత్తు, బరువులు ఎలా చూసుకోవాలో చెప్పడం జరిగింది. ప్రీస్కూల్ సిలబస్ గురించి దాని యొక్క ప్రాముఖ్యత గురించి వివరిం చడం జరిగింది. మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లలు కచ్చితంగా అంగన్వాడి సెంటర్‌కి నమోదు కావాలనే తెలపడం జరిగింది. తధనం తరం అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీలత, ఏఎన్ఎం కవిత, అంగన్వాడీ టీచర్‌లు అంబికా, పద్మ, కవిత ఆయా, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

## బూత్ కమిటీల నియామకం

సూర్య, జమ్మికుంట రూరల్



జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామంలోని 209, 210 పోలింగ్ బూత్ కమిటీలను నియమించారు. ఈ కార్యక్ర మంలో 209 పోలింగ్ బూత్ అధ్యక్షుడిగా ఎగ్గెటి శ్రీధర్, 210 పోలింగ్ బూత్ అధ్యక్షుడిగా మూగల మొగిళి లను బిజెపి ఎన్నికల అధికారి అలివేలు సమ్మిరెడ్డి సమక్షంలో ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి శ్రీరామ్ శ్యామ్, బిజెపి మండల అధ్యక్షుడు సంపెల్లి సంపత్ రావు, ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, మండల ప్రధాన కార్యదర్శి రామిడి సురేందర్ రెడ్డి, నాయకులు హరీష్, నాగపూర్ విక్రం తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



# హత్యా నిందితుడి అరెస్ట్

## - కత్తి, సెల్ ఫోన్, పాస్ పోర్ట్, ద్విచక్ర వాహనం స్వాధీనం - ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి కేసు వివరాల వెల్లడి

**సూర్య వేములవాడ:**

వేములవాడ పట్టణంలో డిసెంబర్ 18న జరిగిన గంగాధర డాక్యుమెంట్ రైటర్ మహమ్మద్ రషీద్ ని హత్య చేసిన కేసులో సాయి నగర్ కు చెందిన నిందితుడు నూనె మనోహర్ ను అరెస్ట్ చేసినట్లు ఏఎస్పీ శేషాద్రి రెడ్డి వెల్లడించారు. శనివారం నిందితుడిని మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఏఎస్పి శేషాద్రిని రెడ్డి మాట్లాడుతూ డిసెంబర్ 18న ఉదయం వేములవాడలోని సాయి నగర్ లో ఉండే నూనె మనోహర్ ఉపాధి నిమిత్తం గల్ఫ్ కు వెళ్లగా, అతడి భార్య మహమ్మద్ రషీద్ అనే వ్యక్తితో అక్రమ సంబంధం పెట్టుకోవడంతో, అట్టి విషయం తెలుసుకున్న నిందితుడు నూనె మనోహర్ 45 రోజుల క్రితం ఇండియాకు వచ్చి తన భార్యతో అక్రమ సంబంధం పెట్టుకున్న రసీదును చంపితేనే తన భార్య తనతో ఉంటుందని భావించి, గత కొద్ది రోజులుగా రసీదు యొక్క కదలికలను గమనిస్తూ, ఎలాగైనా చంపాలనుకొని పథకం ప్రకారం కొబ్బరి బోండాలు కొట్టే కత్తితో రషీద్ పై విచక్షణ రహితంగా దాడి చేసి చంపడం జరిగిందన్నారు. నిందితుడి నుండి నేరం చేయడానికి ఉపయోగించిన కత్తి, సెల్ ఫోన్, పాస్ పోర్ట్ ఒక ద్విచక్ర వాహనం స్వాధీన పరచుకున్నామని, నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలిపారు. హత్యా కేసును చేధించిన వేములవాడ పట్టణ సీఐ వీరప్రసాద్, రూరల్ సీఐ శ్రీనివాస్, ఎస్సైలు రమేష్, మారుతీలను పోలీసు సిబ్బందిని ఏఎస్పీ అభినందించారు.






## రాష్ట్ర స్థాయి సెమినార్ లో చింతకుంట గణితోపాధ్యాయుడు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



రాష్ట్ర స్థాయి గణిత సెమినార్ కి కొత్తపల్లి మండలం చింతకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గణిత ఉపాధ్యాయుడు అడిగొప్పుల సదయ్య ఎంపికయ్యారు. రాష్ట్ర స్థాయి గణిత దినోత్సవ వేడుకలు రాష్ట్ర విద్యా, పరిశోధన మండలి, హైదరాబాద్ గోదావరి హాల్లో ఘనంగా నిర్వహి ంచారు. వినూత్న బోధనా పద్ధతులు ఉపయోగించి విద్యార్థులలో గణిత సామర్థ్యాలు పెంపొందించే ఉపాధ్యాయుల పత్రాలను ఎంపిక చేసి,ప్రతియేటా జాతీయ గణిత దినోత్సవం,శ్రీనివాస రామానుజన్ జయంతి రోజు,డిసెంబర్ ,22 నాడు రాష్ట్ర విద్యా పరిశోధన మండలి, హైదరాబాద్ లో వారిని సన్మానించడం జరుగుతుంది. ఈ సంవత్సరం రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి 31 మంది ఉపాధ్యాయుల పరిశోధనా పత్రాలను ఎంపిక చేయడం జరిగింది,అందులో చింతకుంట ఉపాధ్యా యుడు అడిగొప్పుల సదయ్య ఒకరు. ఈ గణిత సెమినార్ లో సదయ్య గణితశాస్త్రంలోని అధ్యాయాలను ఆటలరూపంలో మార్చి ఎలా బోధిం చవచ్చో సెమినార్ లో ప్రదర్శించి చూపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా సంచాలకులు ఇ వి నర్సింహారెడ్డి సదయ్యని ప్రశంసాపత్రంతో సన్మానించారు.

## కార్మికుల ఆత్మహత్యలు నివారించాలంటూ సిఐటియు నిరసన

**సూర్య సిరిసిల్ల టౌన్**



పవర్లూమ్ వార్పిన్ వైపని అనుబంధ సంఘాల సిఐటియు ఆధ్వర్యంలో పవర్లూమ్ కార్మికుల వరుస ఆత్మ హత్య జరుగుతున్న ఆత్మహత్యల నివారణకు ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూన్న దానికి నిరసనగా సిరిసిల్ల అంబేద్కర్ చౌక్ వద్ద ప్లకార్డుల ద్వారా నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ముశం రమేష్ మాట్లాడుతూ పవర్లూమ్ కార్మికుల ఉపాధి లేక ఆర్థిక ఇబ్బందుల తో వరుసగా ఆత్మహత్యలు జరుగుతున్న సిరిసిల్ల ఉరిసిల్లగా మారుతున్న ప్రభుత్వం ఆత్మహత్యల నివారణకు చర్యలు తీసుకోకుండా మాకేం సంబంధం లేనట్టు నిమ్మకు నీరు ఎత్తనట్టు వ్యవహరిస్తుందని అన్నారు. ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల ఆత్మహత్యలు జరుగుతున్నాయని ఉన్న పని కూడా సంవత్సరం కాలం నుండి కార్మికులకు పని లేకుండా చేస్తే ఎట్లా బతుకుతారో అన్న ఆలోచన ఈ ప్రభుత్వానికి లేద న్నారు.చేనేత జలి శాఖ అధికారులు ఉపాధి లేక ఆత్మహత్యలు చేసుకోవడం లేదని చిత్రీకరించడం ప్రకటనలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు .ఇక ముందు అలాంటి జరగకుండా అధికారులు వివరించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు కోడం రమణ,సిఐటియు జిల్లా నాయకులు అన్నదాస్ గణేష్,వార్పిన్ యూనియన్ అధ్యక్షులు సిరిమల సత్యం,నైపని యూనియన్ అధ్యక్షులు కుమ్మరికుంట కిషన్,డివైఎఫ్ఐ జిల్లా నాయకులు రమేష్ చంద్ర,ఒగ్గు గణేష్,మచ్చ వేణు, బూట్ల వెంకటేశం, బేజిగం సురేష్,స్వర్గం శేఖర్, ఏక్కల్ దేవి జగదీష్,సబ్బాని చంద్రకాంత్, బింగి సతీష్, బల్ల రామచంద్రం,ఏనుగుల రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కులకు మోక్షమేప్పుడూ.

### - బిఆర్ఏస్ పార్టీ మండల అధ్యక్షులు పల్లే నర్సింహారెడ్డి.

### - కాంగ్రెస్ ప్రభుత్వ హామీ లక్ష తోపాటు, తులం బంగారం గోవిందేనా?.

**సూర్య,ఇల్లంతకుంట**



ఆడబిడ్డల వివాహాలకు ప్రభుత్వ కానుకగా కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ చెక్కుల పంపిణీకి మోక్షమేప్పుడో అని బిఆర్ఏస్ పార్టీ మండల అధ్యక్షులు పల్లే నర్సింహారెడ్డి అన్నారు. శనివారం ఆయన ప్రకటనలో మండలంలో ని వివిధ గ్రామాలకు సంబంధించిన కళ్యాణ లక్ష్మి షాదీ ముభారక్ చెక్కులు గత మూడు నెలలుగా లబ్ధిదారులు ఎదురుచూస్తున్న వాటి పంపిణీకి ఇంకా మోక్షం ఎందుకు కలుగడం లేదో, తెలియడం లేదని బాధితులు ఆవేదన చెందుతున్నారన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు కళ్యాణ లక్ష్మి చెక్కుల తో పాటు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చి ఏడాది గడిచిన ఇప్పటి వరకు అమలు చేయకుండా పోయిందని విమర్శలు చేశారు. గతంలో మాదిరిగా సకాలంలో చెక్కులు ఇవ్వకుండా ప్రజలు ఇబ్బందులకు గురిచేయకుండా మానకొండూరు ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ స్పందించి కళ్యాణ లక్ష్మి చెక్కులు త్వరితగతిన అందేలా చూడాలని, లేనట్లయితే మండల కేంద్రంలో బిఆర్ఏస్ పార్టీ ఆద్వర్యంలో లబ్దిదారు లతో పాటు అందోళన చేపట్టనున్నట్లు తెలుపుతూ హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పథకాలన్నీ గోవిందా అయ్యాయని, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ కూడా గోవిందా అవుతుందన్నారు.

## వాణి నికేతన్ హై స్కూల్ లో ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు.

**సూర్య,ఇల్లంతకుంట**




మండల కేంద్రంలోని వాణికేతన్ హై స్కూల్లో శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరి ంచుకొని గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా శనివారం జరిగాయి. పాఠశాల ఆవరణలో విద్యార్థులు 1729 ఆకృతిలో, గణిత చిహ్నాల ఆకృతిలో ఉండడం ఆకట్టుకుంది.అనంతరం విద్యార్థులకు గణితంపై క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ తూముకుంట శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో గణితం విడదీయరాని బంధం ఏర్పరచుకుందన్నారు.విద్యార్థులు గణితంలోని మెలకువలను నేర్చుకోవడం ద్వారా సులభంగా గణితం అవగతం అవుతుందన్నారు. ఈ సందర్భంగా విజేతలకు బహుమతులను అందజేశారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తూముకుంట శ్రీనిధి, గణిత ఉపాధ్యాయులు రాజు,రమేష్,రాజు, సుమంగళి, ఉష, స్వాతి, షమీమా,మౌనిక లతోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు కందుగులలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

**సూర్య, హుజురాబాద్ రూరల్**

హుజురాబాద్ మండలం కందుగుల గ్రామంలో ఈనెల 22వ తేదీ ఆదివారం జయన్న ఫౌండేషన్ శంకర కంటి ఆసుపత్రిల ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ చైర్మన్ గుడిపాటి జైపాల్ రెడ్డి తెలిపారు. హుజురాబాద్ మండలం తో పాటు పరిసర ప్రాంతాల్లోని గ్రామాల ప్రజలు ఈ ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అవసరమైన వారికి ఉచితంగా నేత్ర శస్త్ర చికిత్సలు కూడా చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## తెలంగాణ రచయితల సంఘం కరీంనగర్ ఆధ్వర్యంలో బాలల కవి సమ్మేళనం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

సాహితీ ప్రపంచంలోకి కొత్త తరాల్ని ప్రోత్సహించే దిశగా.తెలంగాణ రచయితల సంఘం కరీంనగర్ ద్వారా బాలల నుండి కవితలను ఆహ్వానించడం జరుగుతుందని తెలంగాణ రచయితల సంఘం,కరీంనగర్ అధ్యక్షులు కొత్త అనిల్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. 8,9,10 వ తరగతి విద్యార్థులు మానవ సంబంధాలు - ఆత్మీయతలు - అనుబంధాల విలువలు అనే అంశంపై కవితలకు పంపవలసిందిగా కోరుతున్నాము .కవితలు తెలుగులో మాత్రమే ఉండాలి,కవిత 24 పంక్తులు మించరాదు.పూర్వ కరీంనగర్ జిల్లా విద్యార్థులంతా పంపవచ్చు.8,9,10 తరగతుల విద్యార్థినీ విద్యార్థులు మాత్రమే పంపండి. కవిత అంశం :మానవ సంబంధాలు - ఆత్మీయతలు - అనుబంధాలు విలువలు, విద్యార్థులు నేరుగా పంపవచ్చు లేదా పాఠశాల తెలుగు ఉపాధ్యాయుల ద్వారా పంపితే ఇంకా మంచిది...కవిత కింద ఫోన్ నెంబర్ , పాఠశాల పేరు తప్పనిసరిగా ఉండాలి.పంపవలసిన ఫోం నెంబర్:905907 2833,6303459252 ఆఖరు తేదీ : డిసెంబర్ 31 2024.వివరాలకు 9395553393 నెంబర్ ను సంప్రదించండి.



## ధ్యానంతో ఏకగ్రత పెంపొందుతుంది

### - విన్నర్ ఎడ్జి కారస్పాండెంట్ టి. మల్లయ్య

**సూర్య గంగాధర**

ధ్యానం వల్ల విద్యార్థులలో ఏకగ్రత పెంపొతుందని విన్నర్స్ ఎడ్జ్ పాఠశాల కరస్పాండెంట్ టీ మల్లయ్య అన్నారు. గంగాధర మండలం మధుర నగర్ లోని విన్నర్ ఎడ్జ్ పాఠశాలలో డిసెంబర్ 21 అంతర్జాతీయ ధ్యాన దినోత్సవం సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ధ్యానం పట్ల అవగాహన కల్పించారు. ధ్యానం చేసి ఏకాగ్రత ను సాధించి చక్కగా చదువులో రాణించాలని గలుగుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు అధ్యాపక బృందం పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన విద్యార్థినికి సన్మానం

**సూర్య కోనరావుపేట**

కోనరావుపేట మండలం ధర్మారం జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థిని పిట్టల పూజిత సీఎం కప్ క్రీడా పోటీల్లో బాలికల విభాగంలో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారు.శనివారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంగలి వెంకన్న గౌడ్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిని పూజిత ను పాఠశాలలో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.విద్యార్థిని క్రీడల్లో రాణించాలని స్పోర్ట్ షూ కు నగదు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... క్రీడల్లో రాణించడం ద్వారా భవిష్యత్ లో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## డీఎం అండ్ హెచ్ఓగా డాక్టర్ రజిత

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



రాజన్న సిరిసిల్ల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి గా డాక్టర్ రజితను నియమించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఎఫ్ ఏ సీ గా ఉన్న డాక్టర్ వసంత రావు స్థానంలో డాక్టర్ రజిత డి ఎం అండ్ హెచ్ ఓ గా నియమితుల య్యారు. ఈ మేరకు శనివారం ఆమె బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝూను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు.